నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం అక్టోబర్ 18, 2023 www.navatelangana.com

వాహనాల తనిఖీల్లో రూ.1.14 లక్షల నగదు పట్టివేత



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పరకాల-హనుమకొండ ప్రధాన రహదారిలో నిమాందారిపేట క్రాస్‌రోడ్ వద్ద సోమవారం రాత్రి ఎస్సై దేవేందర్ సిబ్బందితో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు. అట్టి తనిఖీల్లో ఎం.డి రాజబెల్లి, భాషా ఎంటర్‌ప్రైజెస్, జెమిని డిస్ట్రిబ్యూటర్ దగ్గర రూ.1.14 లక్షల నగదు లభ్యం కాగా పట్టుకొని, నగదుకు సంబంధించిన ప త్రాలను పరిశీలించి, అట్టి నగదు రిలీజ్ గురించి ఫ్లయింగ్ స్కాట్ టీంకు పంచినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

రైల్వేస్టేషన్‌లో లేడీస్ హ్యాండ్ బ్యాగ్‌లు స్వాధీనం



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో భాగంగా మంగళవారం జీఆర్‌పి, ఆర్‌పిఎఫ్ సిబ్బంది వరంగల్ రైల్వేస్టేషన్‌లో లేడీస్ హ్యాండ్ బాగులను పట్టుకున్నారు. ఎటువంటి రసీదులు లే కుండా ఎన్నికలలో మహిళలను ప్ర లోభాలకు గురిచేసేందుకు తీసుకు వచ్చిన సుమారుగా రూ.4.50 లక్ష ల విలువైన 2400 లేడీస్ హ్యాండ్ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. దీవాన్‌అనే వ్యక్తి వద్ద ఎటు వంటి అనుమతులు లేనందున, ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున వాటిని స్వాధీనం చేసుకొని ఎల క్షన్ ఫ్లయిం గ్ స్క్వాడ్ టీమ్-1 ఇంఛార్జి మాధవరెడ్డికి రైల్వే సిబ్బంది అప్పగించారు.

సీపీని కలిసిన బల్దియా కమీషనర్



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా ను బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాష మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతి సింగారం, పత్తిపాక, హుస్సే న్‌పల్లి, మైలారం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలల్లోని పోలింగ్ స్టేషన్లను మంగళ వారం సెక్టోరల్ ఆఫీసర్ డి. ఐలయ్య, ఎస్సై దేవేందర్ సందర్శించి పరిశీలించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ స్టేషన్లలో అవసరమైన వసతుల గురించి పరిశీలించినట్లు సెక్టోరల్ అధికారి ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి చిట్టిరెడ్డి రా జిరెడ్డి పాల్గొన్నారు.

ఊరూరుకి ఆరూరి పాట ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి



బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ హ్యాట్రిక్ విజయం కోసం మండలంలోని తురకల సోమారంకు చెందిన రచయిత, గాయకుడు డెక్క అశోక్ 'ఊరూరుకి ఆరూరి' రాసిన ప్రత్యేక గీతాన్ని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ తనపై పాడిన పాటను ప్రజలు గుండేల్లో పెట్టుకుంటారనీ,అలా ఎప్పటికీ గుండెల్లో పెట్టుకునే పాట ఇది అని అంటూ ఈ పాటకు పనిచేసిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పాట రచయిత, గాయకుడు డెక్క అశోక్ రచించగా, సంగీతం విల్సన్,ఎడిటర్ గా సంతోష్ స్టార్, నిర్మాతగా పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు దర్శకత్వంలో ఈ పాట రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమంలో పార్టీఅధ్యక్షుడురంగు కుమార్, ఎంపీటీసీ మాదుగులరాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, ఎంపిపిలు, జెడ్పీటీసీలు, కార్పొరేటర్లు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, బంధుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన కేసీఆర్ దోపిడి పాలన అంతం చేద్దాం-తెలంగాణను రక్షించుకుందాం కరపత్రాలను తెలంగాణ ఉద్యమకారుల చేసే వేదిక రాష్ట్ర నాయకుడు దామెరకొండ కొమురయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు, నీళ్ళు, నియామకాలుఅనే అంశాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక, సీఎం కేసీఆర్ అధికారం చేపట్టి తొమ్మిదేళ్ల గడుస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలం చెందారని మండిపడ్డారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్కాములతో నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చింతల రవిపాల్, బీసీమండల నాయకులు మాచర్ల సదానందం, ప్రసాద్, శ్రీనివాస్ రావు, లింగయ్య, రంజిత్, వెంకటేష్, రఘు పాల్గొన్నారు.

ఓంకార్ అడుగు జాడల్లో నడవాలి....

నవతెలంగాణ-గీసుగొండ



నవసమాజ స్థాపన కోసం ఓంకార్ చేసిన పోరాటాలను, త్యాగా లను ఎంసీపీఐ (యు) కార్యకర్తలు ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనలో కృషిచేయాలని ప్రముఖ ఆర్థిక రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ మారి గంటి యాదగిరాచర్యులు, గాదెగొనిరవి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మండలంలోని మచ్చాపురంలో ఓంకార్ 15వ వర్ధంతిని పుర స్కరించుకొని, ఓంకార్ గుర్తుగా నిర్మించిన స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్,సుకన్య,గోనె కుమార స్వామి, వరంగల్ జిల్లా కార్య దర్శి పెద్దారపు రమేష్, ఎన్ రెడ్డి హంసా రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, వం గల రాగసుధ, మాస్ సావిత్రి, కొమురయ్య,కనకంసంధ్య, మైదంశెట్టిరమేష్,తాంద్రకళావతి, పల్లె మురళి, కర్ర రాజిరెడ్డి, తు కారాంనాయక్ పాల్గొన్నా రు.

అన్నపూర్ణ దేవిగా అమ్మవారు

నవతెలంగాణ-శాయంపేట

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పెద్ద కోడెపాక శ్రీ రాజరాజేశ్వర స్వా మి దేవస్థానంలో, శాయం పేట లోని శ్రీ శివ మార్కండేయ ఆలయంలో, ఎస్‌పిటి యూత్ అ సోసియేషన్ ఆధ్వ ర్యంలో దేవీ ఘనంగా నిర్వహి స్తున్నారు. మంగళవారం మూ డవ రోజు అమ్మవారిని చంద్ర ఘంట అన్నపూర్ణాదేవి అలంక రణ చేసి, కుం కుమ పూజ, నిత్యహోమాన్ని నిర్వహించారు.



శాస్త్రీయ విద్య, సమసమాజ స్థాపనకై పోరాడాలి



- రాజ్యాంగ లౌకిక వ్యవస్థలను కాపాడుకోవాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి
- ఘనంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక తరగతులు



నవతెలంగాణ-హనుమకొండ

విద్యార్థులు తమ తరగతి పుస్తకాలతో పాటు, సమాజాన్ని కూడా చదవి, సమాజంలోని అనేక రుగ్మతలపై పోరాడాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసన సభాపక్ష నాయకులు చాడ వెంకటరెడ్డి విద్యార్థులకు పిలుపుని చ్చారు. మంగళవారం మండలంలోని ఎర్రగట్టుగుట్టలోని మిత్ర ఎసి కన్వెన్షన్‌హాల్‌లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఏఐఎస్ఎఫ్ స్వేతా అరుణ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్ళపల్లి శ్రీనివాస రావు ఎగురవేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి అధ్యక్షతన శిక్షణ తరగతుల సభ ప్రారంభం కాగా సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో విద్యార్థులను, యువకులను ఏకం చేసి, బ్రిటిష్ వారిని తరిమిన చరిత్ర ఏఐఎస్ఎఫ్‌ది అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య విద్యార్థులకు ప్రశ్నించేతత్వాన్ని నేర్పుతుందని, అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన సంఘంలో మీరున్నందుకు గర్వపడాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత విధాతలని, అలాంటి విద్యార్థులు మంచి సమాజం కోసం శ్రమించాలని అన్నారు. నేడు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని, కవులు, కళాకారులు, రచయితలపై, ప్రజలకోసం మాట్లాడే వారిపై ఉపా కేసులు పెట్టి వేధిస్తున్నారని, దేశంలో రాజేలేనప్పుడు రాజ ద్రోహం కేసు ఎక్కడిదని మండిపడ్డారు. బీజేపి దేశ ప్రజలలో కుల, మతాల పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నదని చాడ ఆరోపించారు. బీజేపీని దేశం నుండి తరిమేయడం ద్వారానే దేశంలో ప్రజాస్వామ్యానికి రక్షణ ఉంటుందని అన్నారు.

మోడీహయాంలో విధ్వంసానికి గురైన రాజ్యాంగ, లౌకిక వ్యవస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు రాజకీయాలకు దూరంగాఉండకుండా రాజకీయంగా ఎదగడం ద్వారానే మెరుగైన స మాజాన్ని ఏర్పాటు చేయడం సాధ్యమని, విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని రాజకీయాలు చేయాలని సూచించారు. మరో అతిథి ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు బడా కాంట్రాక్టర్‌లు, వ్యాపారులు రాజకీయాలను శాసిస్తున్నారని, దీనిపై ప్రజలను ఏఐఎస్ఎఫ్ ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఏఐఎస్ఎఫ్ శిక్షణా తరగతులను విద్యార్థులు ఉపయోగించుకొని, అన్ని విషయాలపై అవగాహన పెంపొందించుకోని, నిరంతరం చదువుతూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని విద్యారంగ సమస్యలపై పోరాడాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో నవచేతన విజ్ఞాన సమితి కార్యదర్శి బీఎస్ఆర్ మోహన్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్‌స్టాలిన్, నాయకులు కర్రే బిక్షపతి, ఏఐ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటిక్యాల రామకృష్ణ , రెహమాన్, నాగజ్యోతి, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు వుట్కూరి ప్రణీత్‌గౌడ్, బాషబోయిన సంతోష్, రాష్ట్ర నా యకులు ల్యాదల్ల శరత్, జేర్రిపోతుల జనార్ధన్, మాగం లోకేష్, జోసెఫ్, రవితేజ, చరణ్ యాదవ్,నరేష్ వివిధ జిల్లా ల నుంచి వచ్చిన విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి కనుగుణంగా విధులు నిర్వర్తించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల నియమావళి కనుగుణంగా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ వరంగల్-నర్సంపేట ప్రధానరహదారి వద్ద గలచెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా సందర్శించి నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా డబ్బు, మద్యం, అక్రమ రవాణాను నియంత్రించేందుకు చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 9 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ బృందాలు, 9 స్టాటిస్టికల్ సర్వేలెన్ టీంలు, 9 వీడియో వ్యూవింగ్ టీంలు నియమించగా నర్సంపేట నియోజకవర్గంలో 3 బృందాల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో గల స్ట్రాంగ్‌రూమ్‌లను ఈవిఎం, గోడౌన్‌ల వద్ద రక్షణ, భద్రతను కలెక్టర్ పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న పోలీ స్‌గార్డులు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల జాబితాను పరిశీలించి పెండిం గులో ఉండకుండా దరఖాస్తులను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో కృష్ణవేణి, ఏసీపీ తిర్మల్‌రావు, తహశీల్దార్ విశ్వప్రసాద్, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

నవతెలంగాణ-సుబేదారి



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని యువత క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి హనుమంతు తెలిపారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ట్స్అండ్‌సైన్స్ కాలేజ్ గ్రౌండ్ జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ హాజరైన ఆయన మాట్లాడారు. యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తూ ఐక్యతను, ఏర్పాటు చేయడం కోసం క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని, పోటీని పెంపొందించుకోవడం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని, జీవితంలో గెలుపు ఓటమి సహజమని, ఓటమి జీవితానికి తొలిమెట్టు అని, దాంతో లక్ష్యాన్ని సాధించాలని తపన పెరుగుతుందని, యువత ఓడిపోతే నిరుత్సాహానికి గురికాకుండా, లక్ష్యాన్ని సాధించాలని తపనతో ఉండాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో యువతలో క్రీడా స్ఫూర్తి తగ్గుతుందని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకుంటేనే, ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. శరీరానికి వ్యాయామం చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌లోథ్‌కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా నాయకులు సముద్రాల అనిల్, వంగాల ప్రణయ్, మెట్టు సమ్మన్న, సముద్రాల రాజులతోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

సమావేశాలు, ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి



- వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి షేక్‌రిజ్వాన్‌బాషా

నవతెలంగాణ-వరంగల్

రాజకీయ సమావేశాలు, ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి అని వరంగల్ (తూర్పు) నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపద్యం లో 106-వరంగల్ (తూర్పు) అసెంబ్లీ నియోజకవర్గం నకు సంబంధించి బల్దియా ప్రధాన కార్యాలయం లో వివిధ అనుమతులకు చెందిన ప్రత్యేక సెల్ లు ఏర్పాటు చేయడం జరిగిందని,అనుమతులు కోరే వివిధ రాజకీయ పార్టీలు 48 గం.ల ముందు గా అనుమతులు పొందాల్సి ఉంటుందని, అనుమ తులు పొందడానికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, రాజకీయ పార్టీల అనుమానాల నివత్తి కోసం హెల్ప్ డెస్క్, ఎన్నికల ప్రత్యేక కంట్రోల్ రూం,ఎన్నికల ప్రత్యేక సెల్, రిటర్నింగ్ అధికారి గదిని ఏర్పాటుతో పాటు ఏక గవాక్ష విధానం (సింగిల్ విండో)లో అనుమతులు పొందడానికి సువిధ సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని రాజకీయ పార్టీలు సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి కోరారు.

ఏర్పాట్లను పర్యవేక్షించిన అదనపు కమిషనర్

బల్దియా ప్రధాన కార్యాలయం లో ఎన్నికల నిర్వహణకు గాను ఏర్పాటు చేసిన వివిధ ఎన్నికల సెల్‌లను మంగళవారం అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమ ర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు తగు సూచనలు చేస్తూ సమర్థవంతంగా రాజకీయ పక్షాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలం లో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పర్యవేక్షకులు ఆనంద్, ఎన్ని కల డీ టీ మధుసుధన్, ఏఎస్ఓ వెంకన్న, సీనియర్ అసిస్టెంట్ మధు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

కారులో నల్లబెల్లం, పట్టిక పట్టివేత

నవతెలంగాణ-నడికూడ



కారులో నల్ల బెల్లం, పటిక తరలిస్తుండగా పరకాల పోలీసులకు పట్టుబడిన సంఘటన హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పరకాల ఏసిపి కిషోర్ కథనం ప్రకారం రూట్ వాచ్‌లో భాగంగా సోమవారం నడికూడ మండల కేంద్రంలో పరకాల పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పద మారుతి 800 కారు పోలీసు వాహనాన్ని ఓవర్టెక్ చేసి పారిపోతుండగా పోలీసులు వెంబడించడంతో వాహనాన్ని పక్కకు ఆపి డ్రైవర్ పారిపోయినట్లు తెలిపారు. వెంటనే పంచుల సమక్షంలో కారును పరిశీలించగా (ఏపీ 28 క్యూ 6556) కారులో 10 క్వింటాళ్ల నల్లబెల్లం, 10కేజీల పటిక తరలిస్తున్నట్లు గుర్తించారు. దాని విలువ దాదాపు రూ.53వేలు ఉంటుందని, కారుతో పాటు పై సరుకులు స్వాధీనం చేసుకొని పరకాల పోలీస్ స్టేషన్లో భద్రపరిచినట్లు తెలిపారు. కారు మహబూబాద్ ఏరియా నుండి వచ్చినట్లు అనుమానిస్తున్నామని నిందితుడిని త్వరలో పట్టుకొని కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

ప్రతీ ఉద్యోగి హెడ్‌క్వార్టర్‌లో ఉంటూ విధులు నిర్వహించాలి

- ఎన్‌పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రతీ ఉద్యోగి కేటాయించిన కేంద్రంలోనే ఉంటూ విధులు నిర్వర్తించాలని ఎన్‌పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు ఆదేశించారు. మంగళవారం నక్కల గుట్టలోని ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ భవన్‌లో ఎండీ అన్నమనేని గోపాల్‌రావు, డైరెక్టర్లు బి.వెంకటేశ్వరరావు, పి.గణపతి, పి.సంధ్యారాణి, పి.మోహన్‌రెడ్డి, వి. తిరుపతిరెడ్డి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఎస్ఈలతో డీఈలతో ఎస్ఏఓలతో వీ డియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో గోపాల్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి విధిగా హెడ్ క్వార్టర్స్‌లో ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. బ్రేక్‌ఇన్స్, ట్రిప్పింగ్స్ అంతరాయాలు లేకుండా ఉండేందుకు సబ్ స్టేషన్ నిర్వహణ చేపట్టాలన్నారు. అలాగే సబ్‌స్టేషన్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని నిర్వర్తించడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఆన్లైన్ ద్వారా బిల్లుల చెల్లింపులు చేయడానికి వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కలెక్షన్ సెంటర్లకు వచ్చే వినియోగదారులకు ఆన్లైన్ చెల్లింపుల ద్వారా కలిగే లాభాలను వివరించాలన్నారు. మీటర్ రీడింగ్ చెక్ చేయాలన్నారు. వర్క్ ఆర్డర్స్ పూర్తి చెయ్యాలన్నారు. రాని బకాయిలు ఉన్న యెడల వసూళ్ళు చెయ్యాలన్నారు. బిల్స్టాప్, డిస్కనెక్షన్లో ఉన్న సర్వీసులను తనిఖీలు చేయాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలను తగ్గించాలన్నారు. రెవెన్యూ కలెక్షన్ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్ఫార్మర్ల తరలింపు డిపార్ట్మెంట్ వెహికిల్లోనే జరగాలన్నారు. గిరి వికాసం, టిఎస్ ఐపాస్, వ్యవసాయ సర్వీసులను వెంటనే మంజూరు చేయాలన్నారు.


ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బి.వెంకటేశ్వరరావు, పి.గణపతి, పి.సంధ్యారాణి, డైరెక్టర్ (ఆపరేషన్, ప్రాజెక్ట్స్ పి.మోహన్ రెడ్డి, ఇంచార్జ్ డైరెక్టర్ (ఫైనాన్స్) తిరుపతి రెడ్డి, సీజీఎంలు బి.అశోక్‌కుమార్, టి.మధుసూదన్, రాజుచౌహాన్, భీకంసింగ్



ఎస్ఈ నిజామాబాద్ రవీందర్, ఎస్ఈ కామారెడ్డి రమేష్, డీఈలు, ఎస్ఏఓలు, డిఈ(ఐటి) అనిల్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీని సన్మానించిన అనుదీప్ శర్మ

నవతెలంగాణ-శాయంపేట



వరంగల్ సిపిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అంబర్‌కిషోర్ ఝాను పెద్దకోడెపాక శివాలయ ఆలయ ప్రధాన అర్చకులు అనుదీప్ శర్మ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వామి వారి ఫోటోను బహుకరించారు. 2014లో వరంగల్ ఎస్పీగా పని చేసిన కాలంలో చేసిన పూజలను గుర్తు చేశారు. ఆయన వెంట నాయకు లు ఇమ్మడిశెట్టి రవీందర్, కోత్వాలు కిరణ్, అమ్మ అశోక్, మోహన్, సాయి పాల్గొన్నారు.

పండగపూట... పస్తులేనా?

- వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కార్మికుల వేడుకోలు

నవతెలంగాణ-శాయంపేట



గ్రామంలో చెత్తాచెదారం తొలగిస్తూ, మురికి కాలువలు శుభ్రం చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న తమకు గత 6 నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని, పండుగ పూట పస్తులే ఉండాల్సిందేనా అని మల్టీ పర్పస్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మైలారంలో మంగళవారం మల్టీపర్పస్ సిబ్బంది మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. గత 6 నెలల నుంచి వేతనాలు ఇవ్వకపోవడంతో, కుటుంబ సభ్యులను పోషించుకోలేని పరి స్థితుల్లో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బంది లతో అప్పులు చేసి ఆర్థికంగా కుంగిపోతున్నామని అధికారులు స్పందించి వెంటనే వేతనాలు చెల్లించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మి కులు మస్కే చేరాలు, పెండెలకిషన్, ఒంటేరుపోశాలు, ప్రశాంత్, గణేష్ పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా జక్కుల సరిత

నవతెలంగాణ-గీసుగొండ

మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా జక్కులసరితను నియమిస్తూ ఇనగాల వెంకటరామిరెడ్డి తన నివాసంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్నకంటి పార్వతమ్మతో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండేటి కొమురారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్, నాగారపు స్వామి, చౌలనాయక్, సుభాష్,గొర్రె రాజు, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ, ములుగు
బుధవారం | అక్టోబర్ 18, 2023 | www.navatelangana.com

అర్ధనారీశ్వరులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 209లో ప్రభుత్వ భూమిలో ఆదివాసీ అర్ధనారీశ్వరిలకు ఇంటి స్థలాలు ఒక్కొక్కరికి మూడుగంటల భూమి ఇవ్వాలని ఆదివాసీ అర్ధనారీశ్వరిల సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం ఇందు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఎస్ఓ రాజ్‌కుమార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా 50 మంది అర్ధనారీశ్వరులు ఉన్నామన్నారు. తమకు సొంతఇళ్లు లేవని, అద్దె ఇంట్లో ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములో తమకు ఇంటి స్థలాలు కేటాయించి ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్ధనారీశ్వరులు కల్తీ చిన్నారి, మడప జెస్సి, పాయం జాను, మద్దెల రేణుక, దుగ్గి కష్ణవేణి, గుమ్మడి లిల్లీ, ఆలేం మహి, పరిశిక రియా, మేసి మల్లయ్య పెద్దబోయిన శ్రీవాణి పాల్గొన్నారు.

గోదావరి గెస్ట్ హౌస్‌కు భారీ బందోబస్తు

- బస చేయనున్న రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ

నవతెలంగాణ-గణపురం



నేడు వెంకటాపురం మండలం రామాంజపురంలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ మహిళా డిక్లరేషన్ వారి బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ. రానున్నారు. బహిరంగసభ అనంతరం రామాంజపురం నుండి వెలుతురులపల్లి క్రాస్, గణపురం, గాంధీనగర్ కరకపల్లి చెల్పూర్. నుండి కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం గోదావరి గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు. అక్కడ రాత్రి రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ బస చేసిన చేస్తారు అనంతరం తెల్లవారి గురువారం కాళేశ్వరం వెళ్ళనున్నారు. కాగా రాహుల్ గాంధీ బస చేసే గోదావరి గెస్ట్ హౌస్ ప్రాంతంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉద్యోగం.. ఉపాధికి కేరాఫ్ అసెండ్ ఐటీఐ

- సాంకేతిక విద్యతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్
- డిపార్ట్‌మెంట్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బీ.సీతారాములు
- అసెండ్ ఐటీఐ కళాశాలలో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సాంకేతిక విద్యతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని డిపార్ట్ మెంట్ రీజి నల్ డిప్యూటీ డైరెక్టర్ బి సీతారాములు అన్నారు. ఉద్యోగ.. ఉపాధి అవకాశాలకు పైడిపల్లిలోని అసెండ్ ఐటీఐ కళాశాల కేరాఫ్‌గా నిలిచిందని కొనియాడారు. హనుమకొండ జిల్లా పైడిపల్లిలోని అసెండ్ ఐటీఐ కళాశాలలో స్నాతకోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి పార్ట్మెంట్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బి సీతారాములు హాజరై మాట్లాడారు. సాంకేతిక విద్యతోనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. పారిశ్రామిక విప్లవం 4.0కి అనుకూలంగా నైపుణ్యాలను పెంచుకుంటూ ఉపాధి అవకాశాలను అందుకోవాలని సూచించారు. స్వదేశంలోప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలతోపాటుపారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన అవ కాశాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఐటీఐతోనూ విద్యార్థులకు ఉజ్వ ల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. హెల్త్ శానిటరీ ఇన్స్పెక్టర్ కోర్సుల్లో శిక్షణ పొంది విజయవంతంగా బయటికి వెళ్తున్న విద్యార్థులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ రంగాల్లో కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వివరించారు. అసెండ్ ఐటీఐ కళాశాలలో రెండేళ్ల కోర్సులు ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్‌తోపాటు ఒక సంవత్సరం హెల్త్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, స్మార్ట్ ఫోన్ టెక్నీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారని గ్రామీణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఐటీఐతో మెండుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జాగిలం రాజ్‌కుమార్

ఐటీఐతో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తున్నాయని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐటీఐ కోర్సులు వరంలా మారాయని అసెండ్ ఐటీఐ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జాగిలం రాజ్‌కుమార్ అన్నారు. తమ కళాశాలలో ఐటీఐ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు మె రుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. స్కిల్ ఇండియాలో భాగంగా 2020 లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాంకేతిక విద్య నుంచి అనుమతి పొందినట్లు తెలిపారు. తమ కళాశాలలో ఐటీఐలో శిక్షణ పొందడానికి పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని , శిక్షణ పొందిన వారు స్వతహాగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థికసాయంతో వ్యాపారాలు ప్రారంభించుకోవచ్చని తెలిపారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు, స్కిల్ ఇండియా, మేడిన్ ఇండియాలాంటి సంస్థల నుంచి ఉపాధి, రుణాలు కూడా పొందే అవకాశం ఉందన్నారు. ముఖ్య అతిథి ప్రముఖ న్యాయవాది ఎర్రం శివశంకర్ మా ట్లాడుతూ విద్యతోనే సమాజంలో స్థాయి పెరుగుతుందన్నారు. ఐటీఐ సర్టిఫికెట్లతో బయటికి వెళ్లే విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలన్నారు. చదువు సామాజిక చైతన్యానికి ప్రతీక అన్నారు. గ్రామీణ విద్యార్థులకు అసెండ్ ఐటీఐ కళాశాల వరంలా మారిందని, ఆహ్లాదకరమైన వాతావరణంలో, నిపుణులైన అధ్యాపకులతో, నాణ్యమైన విద్యనందించడం అభినందనీయం అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వలిశెట్టి గాంధీ, యాంసాని శ్రీనివాస్, బీజేవైఎఫ్ అధ్యక్షులు సూర్యదేవర కార్తీక్, అసెండ్ ఐటీఐ కళాశాల సిబ్బంది సుజిత్ కుమార్, అఖిల్, బాలస్వామి, శ్రీనివాస్, మౌనిక, ప్రశాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్, ప్రియాంక సభను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాలగుడు వెంకటకృష్ణ



నవతెలంగాణ-గోవిందరావుపేట

నేడు వెంకటాపురం మండలం రామప్పలో నిర్వహించే రాహుల్ గాంధీ ప్రియాంకల భారీ బహిరంగ సభను ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో కర్లపాల్లి క్లస్టర్ ఇంచార్జులు రసపుత్ సీతారాంనాయక్, చింత క్రాంతి, తండా కృష్ణ ఆధ్వర్యంలో క్లస్టర్ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ హాజరై మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చిన, తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నేతల వారసులైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ఎన్నికల ప్రచారం సందర్భముగా ములుగు జిల్లా రామప్ప ఆలయానికి విచ్చేసిపూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం మొదలు పెడుతున్న శుభ సందర్భంగా ములుగు జిల్లా నుండి వేలాదిగా తరలి వచ్చి ఘన స్వాగతాలు పలకాలని కోరారు. అలాగే ములుగు నియోజక వర్గ అభివద్ధి కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పేదలకు సంక్షేమ పథకాలు అందాయని, ఉచిత విద్యుత్, ఏక కాలంలో రైతు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరా జల ప్రభ, సబ్సిడీ ఎరువులు, సబ్సిడీ విత్తనాలు, ఉచిత ఎమర్జెన్సీ సేవలు లాంటి అత్యున్నత పథకాలతో పేదల అభివద్ధి జరిగిందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, సీతక్క ములుగు జిల్లాను అభివద్ధి పథంలో నడిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల జిల్లా నాయకులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిక్లరేషన్ భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

- ఎమ్మెల్యే సీతక్కతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన భూపాలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ
- రాహుల్‌గాంధీ రాకతో బీఆర్ఎస్ పార్టీకి, నేతలకు పట్టుకున్న ఓటమి భయం
- అర్హత లేనివారు రాహుల్ గురించి మాట్లాడడం సిగ్గుచేటు
- ఓటమి భయంతోనే వాల్‌పోస్టర్లు : కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జీ బొమ్మకంటి రమేష్



నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని వెంకటాపూర్ మండలం రామాంజపురం గ్రామ శివారులో బుధవారం జరగబోయే కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన మహిళా డిక్లేషన్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లు కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క, భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు 18,19 తేదీల్లో ములుగు, భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యటించనట్లు తెలిపారు. 18వ తేదీ(బుధవారం)రోజున సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా రామప్పకు చేరుకుని, రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడి నుండి ప్రత్యేక బస్సు ద్వారా దేవాలయం నుండి సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామాంజపురం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సభలో ప్రియాంకగాంధీతో కలిసి రాహుల్ గాంధీ మహిళా డిక్లరేషన్ వెల్లడిస్తారని తెలిపారు. సభ అనంతరం అక్కడి నుండి రోడ్డు మార్గంలో వెల్తుర్లపల్లి క్రాస్ రోడ్, గణపురం, గాంధీనగర్ క్రాస్‌రోడ్, చెల్పూరు మీదుగా జెన్ కో గెస్ట్ హౌస్ (గోదావరి గెస్ట్‌హౌస్)కు చేరుకుని, రాత్రి అక్కడే బస చేయనున్నారు. 19వ తేదీ గురువారం ఉదయం 7:30 గంటలకు 5 ఇంక్లైన్ కమాన్ నుండి బాంబుల గడ్డ వరకు నిరుద్యోగ యువత నిర్వహించే భారీ బైక్‌ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొననున్నారని వారు వెల్లడించారు.

ర్యాలీ అనంతరం అక్కడి నుండి తిరిగి రామగుండం పర్యటనకు వెళ్తారని తెలిపారు.

రాహుల్ రాకతో బిఆర్ఎస్ నేతలకు ఓటమి భయం



పోడు భూములకు పట్టాలు కావాలని గిరిజన యూనివర్సిటీ, ములుగు జిల్లా మల్లం పెల్లి మండలం,ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ములుగు నియోజక వర్గానికి గోదావరి జలాలు,బస్ డిపో ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్,కన్నయి గూడెం మండలం,గంగారాం మండలాల లో జూనియర్ కళాశాల,ఇలా అనేక సమస్యలపై అసెంబ్లీలో బయట మాట్లాడిన నాయకురాలు సీతక్క అని రాహుల్‌గాంధీ ములుగు వస్తుంటే బీఆర్ఎస్ నాయకులకు ఎందుకంత ఉలుకు అని మేము సూటిగా అడుగుతున్నామని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జి బొమ్మ కంటి రమేష్ అన్నారు. మంగళవారం ఆయన రమేష్ మాట్లాడుతూ సతీష్‌రెడ్డి మీ సోదరిని ములుగు సర్పంచ్‌గా గెలిపించుకోనిదద్దమ్మనువ్వు మీ అభ్యర్థి కోసం తిరుగుతున్నావు ఏరోజు తెలంగాణ ఉద్యమంలో, ములుగు జిల్లా ఉద్యమములో పాల్గొనని నువ్వు వాళ్ళ వీళ్ళ కాళ్ళు మొక్కి నామినేటెడ్ పదవితెచ్చుకొని ఎన్నికలు రా గానే ములుగు వచ్చి కారు కూతలు కుస్తే ములుగు నియో జకవర్గ ప్రజలు ఊరుకోరు దమ్ము ధైర్యం ఉంటే నీ ఉరు నుండి సర్పంచ్‌గా గెలిచి మాట్లాడు అని నిలదీశారు.

సీఎం కెసిఆర్ పథకాలు ఏ పేదోడికి అందలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ లు అమలు చేసి ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క భారీ మెజార్టీ తో గెలువడం ఖాయమని ములుగు లో కాంగ్రెస్ జెండా ఎగర వేయడం పక్క అని ఆయన అన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- ములుగు (కన్నాయిగూడెం)



పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబం ధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కన్నాయిగూడెం మండలంలోని కొత్తూరు, ఏటూరు గ్రామాల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీచేశారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరమ్మత్తు పనులు పరిశీలించి, మిగిలి ఉన్న పనులు ఈ నెల 20 వరకు త్వరీతగిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు, ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్, ఎన్నికల సమయనికి మౌళిక వసతులు కల్పించాలని, వికలాంగుల కొరకు ర్యాంప్ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ ఓటరు జాబితాను పరిశీలించి, తొలగించిన ఓట్ల పేరు వారు షిఫ్ట్ అయింది, మరణించింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎంతమంది క్రొత్త ఓటర్లుగా నమోదు అయింది, ఎంతమంది ఓటర్లు షిఫ్ట్ అయింది, డూప్లికేట్ ఓటర్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు, ప్రతి బూత్ లెవల్ అధికారి వారి పరిధిలో కనీసం 50 మంది యువతను ఎంపిక చేసి, సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకునేలా చూడాలని, యాప్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయులు సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా డిపిఓ, వెంకయ్య, తహసీల్దార్ సలీం, ఎంపిడిఓ ఫనిచందర్, ఎంపిఓ,రామకష్ణ, ఆర్ఐ, గణేష్, స్థానిక గ్రామపంచాయతీల కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు గుడుంబా విక్రేతలపై కేసు నమోదు

నవతెలంగాణ-గోవిందరావుపేట





ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థమైన గుడుంబా విక్రయి స్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పసర ఎస్సై షేక్ మస్తాన్ తెలిపారు. మంగళవారం పసర పోలీస్ స్టేషన్ ఎస్సై షేక్ మస్తాన్ కథను ప్రకారం మంగళవారం ఉదయం సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకుచల్వాయి, మచ్చాపుర్ గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్నారు అని సమాచారం రాగా వెంటనే ఆ గ్రామానికి వెళ్లి తనిఖీచేయగా నిందితులు గుడుంబా తో పట్టుబ డటం జరిగింది. బండి భిక్షపతి (చల్వాయి) 10 లీటర్స్ గుడుంబా స్వాధీనం, ఒరుగంటి రాజయ్య (మచ్చాపుర్)10 లీటర్స్ గుడుంబా స్వాధీనం నిందితు లను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విలువచేసి విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ మస్తాన్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో పోలీసు సిబ్బందితో కలిసి ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో గోవిందరావుపేట మండల కేంద్రంలో ఒక మహిళ ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మద్యం నిల్వచేసి విక్రయిస్తూ పట్టబడడం జరిగిందన్నారు మద్యం ను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై మస్తాన్ పేర్కొన్నారు. మద్యం విక్రయిస్తున్న అజ్మీర పద్మ నుండి రూ.7557లు విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రాహుల్ పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు



నవతెలంగాణ-ములుగు

- జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నేడు జరగబోవు రాహుల్ గాంధీ పర్యటన నిమిత్తం అధునాతన భద్రత అనుసంధాన బృందం మంగళవారం రామప్ప దేవాలయ ప్రాంగణంలో బుధవారం జరగబోవు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల పర్యటన నిమిత్తం జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్ రాష్ట్ర ఇంటలిజెన్స్ వింగ్, జిల్లా వైద్య ఆరోగ్య, అగ్నిమాపక దళ అధికారులతో కార్యక్రమ నిర్వాహకులతో సంయుక్తంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్వాన్సుడ్ లైసెనింగ్ బందం హెలిపాడ్ ఏర్పాట్లు, సభా ప్రాంగణం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు కార్యక్రమ నిర్వాహకులైన సీతక్క,ఐటీడిఏ పిఓ అంకిత్,సిఆర్పిఎఫ్ కమాండెంట్ కమలేష్, ఓఎస్డి అశోక్‌కుమార్,రాహుల్ గాంధీ వ్యక్తిగత భద్రతాధికారి సబూ, ఏఎస్పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్,కమాండంట్ సదానందం, ఐశ్వర్యం డిఎస్పి నర్సిరెడ్డి, రఘు,డిఎంహెచ్ఓ అప్పయ్య,డిఎస్పి ఇంటలిజెన్స్ జితేందర్, డిఎస్పి ములుగు రవీందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓటమికి భయపడే ఎమ్మెల్యేపై వాల్‌పోస్టర్లు

నవతెలంగాణ- ములుగు



నిత్యం ప్రజలలో తిరిగే ఎమ్మెల్యే సీతక్క పై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి దుర్మార్గపు వాల్ పోస్టర్లు వేయడం ఓటమికి భయపడే ఎమ్మెల్యే సీతక్క ధనబలం అంటూ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి ప్రజాబలం అంటూ వాల్ పోస్టర్లు వేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి, కాసిందేవిపేట గ్రామ సర్పంచ్ ఏండి అహ్మద్ పాషా అన్నారు. ములుగు నియోజకవర్గంలో మొదటిసారి ఇలాంటి వాల్ పోస్టర్లు విడుదల చేయడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్నవారు లేనివారు ఉంటారని నిత్యం ప్రజలలో తిరిగే ఎమ్మెల్యే సీతక్కను ధనబలం తోనే తిరుగుతుందని బడే నాగజ్యోతిని పేద కుటుంబానికి చెందిందని నిత్యం ప్రజల కోసం పనిచేస్తుందని చెప్పే ములుగు జిల్లాకు చైర్మన్ గా వైస్ చైర్మన్ గా ఉండి వరగబెట్టింది ఏమీ లేదని ఆయన అన్నారు. ఓటమి భయంతోనే ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క పై తన బలం ఉందని వాల్ పోస్టర్ వేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు.

ఏం ముఖంపెట్టుకుని రాహుల్ రామప్పకు వస్తున్నారు ?

- బీఆర్ఎస్ హయాంలోనే మహిళా సంక్షేమం
- 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో మహిళలకు చేసేందేమిటీ ?
- కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరో రామప్ప వేదికగా ప్రకటించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు



ఉమ్మడి రాష్ట్రంలో మహిళ సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రజలను అష్టకష్టాలకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కారణంగా ఆ నాడు భ్రూణ హత్యలు నిత్యం కొనసాగగా కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీఠ వేయడమే కాకుండా భ్రూణ హత్యలు లేకుండా చేసిందని జడ్పీచైర్‌పర్సన్, బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో రెడ్కో చైర్మన్ వై.సతీశ్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, ఇతర నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మెనిఫెస్టో మినీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ మేరకు నాగజ్యోతి మాట్లాడుతూ మహిళా డిక్లరేషన్ పేరుతో నేడు ములుగు జిల్లాలో పర్యటించనున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వారి పార్టీ 50ఏళ్ళ పాలనలో మహిళా సంక్షేమానికి చేసింది ఏమిటో చెప్పాలని అన్నారు. రాష్ట్రంలోని పోడురైతులకు పట్టాలు అందించే క్రమంలో ఆ నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2005లో రూపొందించిన అటవీ హక్కుల చట్టంలోని పొంతన లేని నిబంధనలతో పట్టాలజారీలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వచ్చిందని అన్నారు. ఎమ్మెల్యే సీతక్క రెండు సార్లు ములుగు ప్రాంత ప్రజల అభివద్ధి కోసం చేసింది ఏమి లేదని అన్నారు. గిరిజన బిడ్డగా పోడు కష్టాలను తాను కల్లార చూశానని తెలిపారు. కాంగ్రెస్ హయంలో పట్టాల కోసం రైతులు ఆందోళన చేస్తే తూపాకుల తూటాలతో కాల్చి చంపిన చరిత్ర ఆ పార్టీకి ఉందని గుర్తు చేశారు. గిరిజనులు సాగు చేసుకొని కండుపు నిండా తినకుండా చేసిన ఆ పార్టీ నేడు ఓట్లు అడిగేందుకు ఏం ముఖం పెట్టుకొని గ్రామాల్లోకి వెళ్తుందో ప్రజలకు చెప్పాలని అన్నారు. సాగుదారులను యజమానులను చేసింది సీఎం కేసీఆర్ అని తెలిపారు. బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు అందకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. తనకు భారీ మెజార్టీ పొందేలా నియోజకవర్గ ఓటర్లు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేయాలని నాగజ్యోతి అభ్యర్థించారు.

కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరో రామప్ప వేదికగా ప్రకటించాలి

6 గ్యారెంటీలపేరుతో ప్రజల ముందుకు ఓట్లు అడిగేందుకు వస్తున్న కాంగ్రెస్ అధినేత రాల్ గాంధీ రామప్ప వేదికగా అమలు చేసే కాం గ్రెస్ పార్టీ సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించాలని రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేసే నాయకుడే లేడని అన్నారు. కాంగ్రెస్ తప్పిదారిన అధికారంలోకి వస్తే గ్యారెంటీల మాట ఏమో కాని మూడు స్కీమ్‌లు కాదు కదా మూడుస్కామ్‌లు మాత్రం ఖచ్చితంగా జరుగుతాయని తెలిపారు. జాతీయ పార్టీకి చెందిన రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడిగా ఉండి పార్లమెంట్‌లో ఏ నాడు కూడా తెలంగాణ సమస్యలపై గళం ఎత్తలేదని అన్నారు. మేడారం మహా జాతరకు జాతీయహోదా, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ పార్టీ తరుపున రాహుల్ గాంధీ ఎప్పుడు కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయలేదన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, మాజీ ఎంపీపీ డోలి రమేష్, ఎంపీటీసీ గొరె సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకులు అజ్మీరా ధరమ్‌సింగ్, పోడెం కృష్ణప్రసాద్, భూక్య దేవ్‌సింగ్, వేముల బిక్షపతి, సానికొమ్ము రమేష్‌రెడ్డి, వీర్ల వెంకన్న, బైకాని ఓదేలు, గడ్డమీది భాస్కర్, గరిగె రఘు, కాకి పురుషోత్తం, దొడ్డిపెల్లి రఘుపతి, కోగిల మహేష్, గజ్జి నగేష్, లింగమూర్తి, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి ఇందిర రాక

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థి, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటించిన అనంతరం మొదటిసారి బుధవారం నియోజక వర్గానికి రానున్నారు. ఈ క్రమంలో నియోజక వర్గ పరిధి లోని నెలుట్ల క్రాస్ రోడ్డు వద్ద పెద్దయెత్తున స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు, అభిమానులు ఏర్పాట్లు చేస్తున్నారు.



పోలింగ్ కేంద్రాలను సందర్శించిన తాసిల్దార్

నవతెలంగాణ - జఫర్‌గడ్

మండలంలోని ఉప్పుగల్లు, కోనయి చలం, కునూరు, తీగారం గ్రామాలలో మంగళవారం తాసిల్దార్ ఆంజనేయులు పోలింగ్ సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలు స్థితిగతులను అడిగి తెలుసుకున్నాడు. పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి బిఎల్ఓ లకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల మేనిఫెస్టో లో ఉద్యోగ, కార్మికుల డిమాండ్లను చేర్చాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ రమ

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే ఎన్నికల్లో పోటీ చేసే అన్ని రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యో కార్మికుల డిమాండ్స్ ను చేర్చాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ రమ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.

ఈసందర్భంగా ఎస్ రమ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అధికార పార్టీ ప్రతిపక్షాలు మా ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ కార్మికుల గురించి వారి డిమాండ్ల పరిష్కారం కోసం ఏం చేస్తారనే అంశాలపై వారి వారి మేనిఫెస్టోలో పేర్కొనకపోవడం సమంజసం కాదన్నారు. బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించరన్నారు అన్నారు . ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయని బిఆర్ఎస్ కు ఓటమి భయంతోనే మోసపూరిత హామీలు చేస్తున్నారని తెలిపారు. గత ఎన్నికల్లో దళితులకు మూడు ఎకరాల భూమి ఇంటికో ఉద్యోగం డబల్ బెడ్ రూమ్ స్కీం కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్ ఇలాంటి వాగ్దానాలన్నీ అటకేక్కాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల చెందిన లక్షలాదిమంది కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం ఉద్యమిస్తుందన్నారు 34 రోజులు సమ్మె చేసిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను డిమాండ్లను పరిష్కరించలేదని మండిపడ్డారు మున్సిపల్ కార్మికులు ఆశా అంగన్వాడీ మధ్యాహ్న భోజనం కార్మికులు , కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ అన్ని రంగాల ఉద్యోగ కార్మికులు లక్షలాదిమంది వేతనాలు పెంపు ఉద్యోగ భద్రత పర్మినెంట్ సమాన పనికి సమాన వేతనం కావాలని పోరాడుతున్నారని తెలిపారులి లిఅసంఘటిత రంగ కార్మికులకు హమాలి బిల్డింగ్ కార్మికులు ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించారని ఈ సందర్భంగా అనేక డిమాండ్ల ను ప్రభుత్వం దష్టికి తీసుకుపోయిన బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని గుర్తు చేశారు దేశంలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడలు తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారీ కార్పోరేట్ శక్తి యాజమాన్యాలకు బానిసలుగా మార్చే కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలన్నారు ఈ తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం బిఆర్ఎస్ ను బిజెపిని ఓడించేందుకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారులి లిఎన్నికల మేనిఫెస్టో లో కార్మిక వర్గం గురించి ప్రస్తావన చేయని పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారులి లిఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ జిల్లా రంగాల బాధ్యులు సుంచు విజేందర్, చిట్యాల సోమన్న, జోగు ప్రకాష్, అన్నెబోయిన రాజు, రామచంద్రం, బాలరాజు గౌడ్, అపరాధపు రాజు, వడ్డేపల్లి బ్లెస్సింగ్, జిల్లా నాయకులు రాజారాం, రాజు , మల్లేష్, రాజ్, సిద్ధులు,రామ్ నారాయణ, కృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.





ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించాలని, ఇల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి హెచ్ శివలింగయ్య అన్నారు. ఎన్నికల సందర్భంగా మంగళవారం జనగామ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, డిపో వద్ద ఓటు హక్కు ప్రచారం, ఓటు హక్కు వినియోగం పై నిర్వహిస్తున్న కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల విధులలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ను విధిగా వినియోగించుకోవాలి అని సూచించారు. అర్బన్ ప్రాంతాలలో ఓటు హక్కు వినియోగం పై అధికారులు విరివిగా అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని అన్నారు ఓటు హక్కు పై అందరూ అవగాహన పెంచుకొని తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా పరిధిలో జనగామ, తొర్రూరు, చేర్యాల మున్సిపల్ పరిధి జనగామ జిల్లాలో వస్తుంది కాబట్టి అక్కడ కూడా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ప్రతి ఒక్కరిలో ఓటు హక్కు వినియోగం పై ప్రత్యేక కార్యక్రమాలు స్వీప్ ఆక్టివిటీస్ ద్వారా జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. సామాజిక మాధ్యమాలు, సోషల్ మీడియాలో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథులు వారి పాటల ద్వారా ఓటర్లను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఆర్టీసీ డిఎం జ్యోత్స్న, ఆర్టీసీ కళాకారులు సాంస్కృతిక సారథులు తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయం గోశాల ఆధ్వర్యంలో...

లేగ దూడల పంపిణీ

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని చిన్న తండా గ్రామంలో మంగళవారం తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ లేగ దూడలు పంపిణీ చేయడం జరిగింది.ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక చోట్ల పేద రైతులకు లేక దూడలు పంపిణీ చేయుటకు రైతులకు అండగా నిలిచి ఎన్నో సంక్షేమ కార్యాలు చేపడుతున్న రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ గారికి రైతుల పక్షాన కతజ్ఞతలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ మనకు మేలుకోరి పశువులను ఇచ్చిన అగర్వాల్ కతజ్ఞతలు కోవులను మంచిగా పెంచుకోవాలి. వాటి నుండి వచ్చే పీడ మూత్రం ద్వారా రైతులు సేంద్రియ పద్ధతిలో పంటలు పండించి అధిక దిగుబడులు పొందాలి. ఎండాకాలంలో దష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు రైతులకు, గోషాల ప్రతినిధులకు. పశుగ్రాసం అందించే విధంగా. చర్యలు తీసుకోవాలి. మహేష్ అగర్వాల్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి. మరి కొన్ని చోట్ల నిరుద్యోగులకు ఫినాయిల్ తయారుచేసి వాళ్ళు జీవన ఉపాధి కొనసాగించుటకు తగు చర్యలు చేపట్టి తగినంత పని బాధ్యత వాళ్ళు యువత కు చేయూతనివ్వడానికి మీ ముందు ఉన్నామని మహేష్ అగర్వాల్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతులు చూపిస్తున్న ఆధారపడి మహేష్ అగర్వాల్ హర్షం వ్యక్తం చేస్తూ రైతుల కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి స్వామి నాయక్, గోశాల సూపర్నెంటల్ దుర్గం రోజా, గోశాల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గణేష్ , గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూటికంటి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మునిగే నరేష్, పూజారి రజినీకాంత్, పులి సదయ్య గౌడ్, పులి ప్రశాంత్, జీడి సంజయ్, చారగొండ్ల రాజు, పూజారి సతీష్ ఈర్ల పర్శరాములు, ఎండీ షామిళ్ ల ఆధ్వర్యంలో సుమారు 150 మంది యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం నియోజకవర్గం కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి,బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్,మండల రైతు కోఆర్డినేటర్ పాలకుర్తి గ్రామ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు , ముస్కు రాంబాబు,చీలివేరు పెంటయ్య,తిరుమలగిరి మాజీ సర్పంచ్ కూటికంటి రాజు, సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు,తిరుమలగిరి గ్రామ పార్టీ ఉప సర్పంచ్ బక్క నాగరాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు కూటి కంటి పర్శరములు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కౌడగాని సుధాకర్, మండల యూత్ నాయకులు మామిండ్ల శోభన్ బాబు, తిరుపతి నాయక్ గజ్జి సంతోష్ కుమార్ మండల మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కొడకండ్ల : మండలంలోని రేగుల గ్రామంలో బుధవారం గిరిజనులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని అఖ్యాతండ గ్రామపంచాయతీ చెందిన 180 కుటుంబాలు ఏడు నూతల గ్రామానికి చెందిన 30 ముదిరాజ్ కుటుంబాలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి ఝాన్సీ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ పార్టీలో అణిచివేత గురవుతున్నామని విసుగు చెందిన కార్యకర్తలు ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ హరిజన గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందాలన్నా న్యాయం జరగాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని డిసెంబర్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ ఐక్య తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు చంద్ర నాయక్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ మండల నాయకురాలు సువర్ణ సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార స్థాపన

ధర్మ సమాజ్ పార్టీకే సాధ్యం

నవతెలంగాణ-పాలకుర్తి

బహుజన రాజాధికార స్థాపన ధర్మసమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుందని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బూడిద సునీల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఆ పార్టీ కడపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజల తరపున అగ్ర కులాల పార్టీలను ఎదిరించేందుకు ఈ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం లో ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు డిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారధన్ మహారాజ్ తనకు ఈ అవకాశం కల్పించారని తెలిపారు. ఈ ఎన్నికల్లో విద్యావంతులు ప్రజాస్వామ్య వాదులు మేధావులు విద్యావంతులు తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి వెంకట స్వామి సదానందం గాదే కర్ణాకర్ తదితరులు ఉన్నారు.



కేసీఆర్ పునరాలోచించి రాజయ్యకే బీ ఫామ్ ఇవ్వాలి

మేం బీఆర్ఎస్ నాయకులం కాదా..?

జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి

నవతెలంగాణ - స్టేషన్ ఘన్‌పూర్

మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య నియోజక వర్గంలో పార్టీ శ్రేణులను కలుపుకుని నడుచుకున్న తీరుగా, తమ పార్టీ అధిష్టానం ప్రకటించిన ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తాము భారత రాష్ట్ర సమితి పార్టీ వాళ్ళమే కాదన్నట్టుగా, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, గ్రామాలల్లో కొందరు నాయకులు క్లస్టర్ సమావేశాల పేరిట, బూత్ కమిటీలు నియమిస్తు తమపై చిన్నచూపుగా వ్యవహరిస్తూ పూర్తిగా విస్మరిస్తున్నారని, పార్టీ అధినేత సీఎం కేసీఆర్ పునరాలోచనతో ఎమ్మెల్యే రాజయ్యకే పార్టీ బీఫాం ఇవ్వాలని అన్నారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ముందు విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ పాలనలో ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ ఉన్నతికి ఎంతో సహకారాలు ముందుకు సాగుతున్నమని, గ్రామాల సర్వతోముఖాభివద్ధి దిశగా ప్రజలకు ఎన్నో మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. నియోజక వర్గ అభివద్ధి ప్రధాత ఎమ్మెల్యే డా. రాజయ్యతో వెన్నంటే ఉండి, ప్రజా ప్రతినిధుల గెలుపు కోసం పార్టీ శ్రేణులమంతా కషి చేశామని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో తాము ఎంతో కష్టించి పనిచేసిన నిఖార్సైన నాయకులమని అన్నారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒట్టెద్దు పోకడలతో వెళ్ళడం సరైంది కాదని, మేం బీఆర్ఎస్ నాయకులం కాదాని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల కుమార్, సర్పంచ్ తాటికొండ సురేష్, శ్రీనివాస్, బాబు, కె. కుమార్, ఆకారపు అశోక్, నర్సింహ, గుండె మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడుగా యాసీన్ పాషా

నవతెలంగాణ- దంతాలపల్లి

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా డి సీ సీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి , మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్ హైమద్ అధ్వర్యంలో షేక్ యాసిన్ పాష కు కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడుగా నియమితులయ్యారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాసీన్ పాషా మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ సెల్ మండల అధ్యక్షునిగా షేక్ మహబూబ్ పాషా

నవతెలంగాణ - కురవి

సీరోలు మండలం కోత్తూరు (సి) గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ పాషా ను సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షునిగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ సీరోలు మండలం లో మైనారిటీ విభాగం అభివద్ధి కి ఎల్లవేళలా కషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ డాక్టర్ రాంచంద్రునాయక్,జిల్లా నాయకులు బండి శ్రీనివాస్ సీరోలు మండల అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి లకు , కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



ములుగు గడ్డపై గులాబీ జెండాను ఎగురవేద్దాం

ఏరువ సతీష్ రెడ్డి - రెడ్కో చైర్మన్

మీ కష్ట సుఖాల్లో నేనుంటా: బడే నాగజ్యోతి

నవతెలంగాణ -కొత్తగూడ :

ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి ములుగు గడ్డ పై గులాబీ జెండా ను ఎగురవేద్దాం అని టీఎస్ రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు.మంగళవారం మండలం లోని ఓటాయి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు అధ్యక్షతన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి సిద్ధాంతం, కేసీఆర్ అభివద్దే ములుగు అభ్యర్థి నాగజ్యోతిని గెలిపిస్తుందని అన్నారు. నాగజ్యోతి చిన్నతనంలోనే వారు నమ్ముకున్న సిద్దాంతం, ప్రజల కోసం ఆనాడు నాగజ్యోతిని వదిలి అడవులకు వెళ్ళి అమరత్వం చెందిన తీరు ములుగు ప్రజలకు తెలిసిందేనని అన్నారు. అంతటి చరిత్ర కలిగిన నాగజ్యోతిని ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ జన్మను ఇచ్చి మనముందుంచారని అన్నారు. అనంతరం ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ మీ కష్ట సుఖాల్లో నేనుంటానని ఏజెన్సీ ప్రజలకు హామీ ఇచ్చారు. ములుగు నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వాదించి గెలిపించాలని కోరారు. ఇండ్లు లేని పేద ప్రజల ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన తరువాతే నేను ఇంటి నిర్మాణం చేపడతానని చెప్పారు. కొత్తగూడ, గంగారం ప్రజల కలలను సాకరం చేసేందుకు కషి చేస్తానని హామి ఇచ్చారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల నుండి వివిధ పార్టీల నుండి చేరిన కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఓడిసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, పోదెం కష్ణ ప్రసాద్, దేవ్ సింగ్, ధరమ్ సింగ్, మండల అధికార ప్రతినిది బానోత్ నెహ్రు నాయక్, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు పాల్గోన్నారు.



కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుల నియామకం

నవతెలంగాణ - మరిపెడ

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన మహమ్మద్ అప్సర్, కాంగ్రెస్ పార్టీ మరిపెడ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఎండి అజీజ్ పాషాలు రాష్ట్ర అధ్యక్షులు సోహెల్ చేత నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్చందర్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, షేక్. తాజోద్దీన్, ముదిరెడ్డి వీరారెడ్డి, బోర గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచార రథం ప్రారంభం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామంలో కడియం శ్రీ హరి ఎన్నికల ప్రచార రథాన్ని చిట్ల భూపాల్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. మండలం సర్పంచ్‌లు మండలం నాయకులు ,కార్యకర్తలు కడియం యువసేన సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడప గడపకు ఆరు గ్యారెంటీల పత్రాలు

నవతెలంగాణ - చిన్నగూడూరు



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా ప్రజలకు అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ మేనిఫెస్టోను రూపొందించింది. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సుధాగాని నాగేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తానే కుటుంబ నియంత పాలన పోయి సామాజిక పాలనా వస్తుందని అన్నారు. గడపగడపకు వెళ్లి ఆరు గ్యారెంటీ పత్రాలను చూపిస్తూ కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాడిపెల్లి జీవన్, దాసరి శ్రీనివాస్, వార్డు సభ్యులు కొత్త పుష్పలత శేఖర్ గౌడ్, కంగారుబోయిన శ్రీనివాస్, వెంకన్న, ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ వెంకన్న పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నా దేశం మహెూత్సవం

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నా మట్టి నా దేశం మహెూత్సవం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కోటేష్ మాట్లాడుతూ..జన్మనిచ్చిన నేల తల్లిని స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వంగా ఉందని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి.ఓ సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



భారీ మెజార్టీతో గెలుస్తాం: మంత్రి ఎర్రబెల్లి

- పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-పెద్దవంగర

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో కంటే రికార్డు మెజారిటీతో గెలుస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం బొమ్మకల్లు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి సోమనర్సింహా రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, మాజీ జెడ్పీటీసీ జాటోత్ కమలాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి పనులే తనను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని అన్నారు. ప్రతి ఇంటికి కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ మేనిఫెస్టో భరోసా కల్పిస్తుందని చెప్పారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డెబోయిన గంగాధర్ యాదవ్, గిరగాని రవి, ఎరసాని సమ్మయ్య, ఎరసాని రాంమూర్తి, గంగారపు పెద్ద వెంకన్న, గంగారపు వెంకన్న, సుమంత్, రాజేష్, వెంకన్న, యాకన్న, సోమయ్య, ద్రావిడ్ పాల్గొన్నారు.



ఎన్నికల హామీ గానే మిగిలిన ఉక్కు పరిశ్రమ

నవతెలంగాణ-మహబూబాబాద్

బయ్యారం ఉక్కుపరిశ్రమ కేవలం ఎన్నికల హామిగానే మిగిలిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. 2018లో బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపణకై అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్న నేతలను పోలీసులు అరెస్టు చేసి కేసులు పెట్టారు. ఈక్రమంలో మంగళవారం నాడు నేతలు మహబూబాబాద్ కోర్టుకు హాజరయ్యారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ తెలంగాణ పునర్విభజన చట్టంలో భాగంగా బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాని అన్నారు. బయ్యారం, గూడూరు, గార్ల తదితర మండలాల్లో వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న సహజ వనరులను రాష్ట్ర అభివద్ధికి అందించడంలో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కొరవడిందని దుయ్యబట్టారు. మానుకోట ఉక్కు మానుకోట హక్కు అంటూ అఖిలపక్షం నేతత్వంలో చేసిన పోరాటానికి ఫలితంగా కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని వాపోయారు. అటు కేంద్రం ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండూ ఒకరిమీద ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఉక్కు పరిశ్రమ స్థాపన విషయంలో దొంగాట ఆడి ప్రజల్ని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమ స్థాపించినట్లైతే ఆర్థికంగా వెనుకబడిన మానుకోట ప్రాంతం అభివద్ధి చెందడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేదని అన్నారు. ఇటీవలే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకున్న ప్రభుత్వం ఉక్కుపరిశ్రమ స్థాపన హామీని గాలికొదిలిందని ఎద్దేవాచేశారు. రాబోయే రోజుల్లో ఉక్కుపరిశ్రమ స్థాపనే ధ్యేయంగా ఈప్రాంత ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మల్లికార్జున్, తెలంగాణ ఉద్యమ నాయకులు గుంజె హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహణ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మండలంలోని అర్పణ పల్లి గ్రామంలో ఫేమస్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 19,20,21 తేదీలలో మండల స్థాయి టోర్నమెంట్ కబడ్డీ ఆటల పోటీల నిర్వహించడం కోసం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. కేసముద్రం, ఇనుగుర్తి మండలాల స్థాయిలో క్రీడాకారులకు సద్దుల బతుకమ్మ దసరా పర్వదినాన సందర్భంగా కబడ్డీ ఆటల పోటీలు నిర్వహించచున్నారని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ టీముల యొక్క వివరాలు నమోదు చేసుకొని ఆటల పోటీలలో పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటుకోవాలని తెలిపారు. కేసముద్రం , ఇనుగుర్తి మండలాలతో సహా ప్రత్యేక ఆహ్వానిత గ్రామాలు నాగారం, లక్ష్మీపురం, తీగలవేణి, రాజనపల్లి, నాయక్ పెల్లి, ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు, 9652308604,9666843926,9392303207, క్రీడాకారులు ఈ నెంబర్ను సంప్రదించవలసిందిగా తెలిపారు.

జోనల్ స్థాయిలో బహుమతులు సాధించిన గురుకుల విద్యార్థులు

వతెలంగాణ-కేసముద్రంరూరల్

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అధ్వర్యంలో రాయపర్తి లో నిర్వహించిన 9వ జోనల్ మీట్ క్రీడా పోటీల్లో పాల్గొన్న తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల, ఇనుగుర్తి. విద్యార్థులు అండర్-19 విభాగంలో చెస్ లో ప్రథమ బహుమతిని పొందిన విద్యార్థి జి .రవళిక , అండర్-19 విభాగంలో షార్ట్ పుట్ లో ప్రథమ బహుమతిని పొందిన విద్యార్థిపి. హైమావతి.అండర్-19 విభాగంలో కబడ్డీలో హైమావతి , రవళిక, నందిని, రేష్మ, పూజ, మహేశ్వరి, ఐశ్వర్య, ప్రథమ బహుమతిని సాధించారు. పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ బి. భాగ్యం ,వైస్ ప్రిన్సిపల్ బి. వెంకయ్య అండర్-19 లో అన్ని ప్రథమ బహుమతులను సాధించిన విద్యార్థులను క్రీడా కవిత, ఈ. మహేశ్వరి ,విద్యార్థులను ప్రశంసిస్తూ అభినందించారు.

కాంగ్రెస్ గ్యారంటీలతో ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ- కురవి

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరచిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పినవి చెప్పినట్టు తూచా తప్పకుండా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న కరపత్రాలతో ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పిసిసి చీఫ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యులు రామచంద్రనాయక్, టౌన్ ప్రెసిడెంట్ నారాయణ రాజేందర్ కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమని, బిఆర్ఎస్ ని ప్రజలు విశ్వసించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు కే. ఆనందం, కష్ణ, వీరభద్రం ,గణేష్ , నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు తెలంగాణ నెంబర్ వన్

- మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్



అన్ని వర్గాల ప్రజలకు పేదలకు సంక్షేమ పథకాలు సరి సమానంగా పంచడంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం చేరుకున్న మంత్రి ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక దుర్భిక్షం పోయి సుభిక్షం అయిందని, సంక్షోభం పోయి సంక్షేమం అయిందన్నారు. రాష్ట్రం వచ్చాక ప్రజల ఆదాయం పెరిగిందని, ఉపాధి అవకాశాలు పెరిగాయి, మౌళిక సౌకర్యాలు మెరుగుపడ్డాయి, సంపద పెరిగింది అన్నారు. 2014, 2018 ఎన్నికల్లో పట్టిన గతే బిజెపికి కాంగ్రెస్ కు పడుతుంది ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అమాలుకానీ హామీలను ఇస్తున్నారు. ప్రజలు ఆలోచించాలి అది సూచించారు. కాంగ్రెస్ బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేసి ఉంటే ఇక్కడ ప్రజలు కొంతైనా నమ్మేవారు అన్నారు. ఎన్నికలు రాగానే కొత్తబిచ్చగాళ్ల మాదిరిగా కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాలమీద పడుతున్నరు. నోరు తెరిస్తే చాలు అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నరు అని వ్యంగ్యంగా అన్నారు. మాయమాటలు, మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నరు. నమ్మితే మోసపోవడం ఖాయం. ప్రజలు గమనించాలి అని సూచించారు. రైతుబీమా తరహాలోనే పేదల కోసం "కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి దీమా" ను అమలు చేస్తారన్నారు. దేశంలో అత్యధిక మందికి, ఎక్కువ మొత్తంలో పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. రాష్ట్రంలో 46 లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయని, 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ. 200 ఉండేది అని వివరించారు. తెలంగాణ వచ్చాక 2016 లకు పెంచుకున్నామని, నిన్న మేనిఫెస్టో ప్రకారం ఏటా రూ. 500 పెంచుతూ 2028 నాటికి రూ. 5016 పెంచుతారన్నారు.

దివ్యాంగులకు ప్రస్తుతం ఉన్న రూ. 4016 ను ఎన్నికలు పూర్తవ్వగానే రూ. 5016 కు, తదుపరి రూ. 6016 కు పెంచుతారన్నారు. అర్హులైన మహిళలు అందరికీ నెలకు రూ. 3000 గౌరవ భతి అందుతుందన్నారు. రైతుబంధు రూ. 16,000 కు పెంపుదల ఉంటుందన్నారు .రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేస్తానన్నారు. గృహలక్ష్మి ఇళ్ళ మంజూరుతో పాటుగా స్వంత స్థలం లేని పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేస్తామన్నారు. అగ్రవర్ణ పేదలకు ప్రతి నియోజకవర్గంలో గురుకులం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అర్హులైన పౌరులందరికి రూ. 15 లక్షలతో కేసీఆర్ ఆరోగ్య రక్ష తీసుకురానున్నట్లు తెలిపారు.పేదలకు రూ. 400 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. చెప్పిన పనులను కేసీఆర్ మాత్రమే చేయగలరు, ప్రజలు కేసీఆర్ ను మాత్రమే నమ్ముతారన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసింది అన్నారు. కాంగ్రెస్, బిజెపి లకు మెజారిటీ స్థానాలలో అభ్యర్థులు లేరు. డిపాజిట్లు రావు. అధికారం మీకు కలనే అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హైట్రిక్ కొట్టడం ఖాయమని, ప్రతి కార్యకర్త సైనికులు లాగా పని చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, జడ్పీ చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మరియు ఎంపీపీలు, జడ్పిటిసిలు మండల పార్టీ అధ్యక్షులు రైతు సమన్వయ కమీటీ కోఆర్డినేటర్లు, పిఎసిఎస్ చైర్మన్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు, మండల జనరల్ సెక్రటరీలు, సింగల్ విండో డైరెక్టర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొంటారు.

పాలకుర్తిలో కాంగ్రెస్ విజయ దుందుభి మోగిస్తాం

నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ విజయ దుందుభి మోగిస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నవంగర, చిట్యాల, బొమ్మకల్లు గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ ప్రజా సంకల్ప యాత్ర నిర్వహించారు. అంతకుముందు గ్రామాల్లో ఝాన్సీ రెడ్డి కి కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున డప్పు చప్పుల్లు, కోలాటాలు, బతుకమ్మ లతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించి, మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన తోనే అభివద్ధి సాధ్యం అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం కోసమే అమెరికా లోని విలాసవంతమైన జీవితాన్ని త్యాగం చేశారని చెప్పారు. తొర్రూరు ప్రాంత ఆడబిడ్డను, ఎన్నికల్లో ఆదరిస్తే నిజమైన అభివద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. కేసీఆర్ మోసపూరిత వాగ్దానాలు నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. ఎమ్మెల్యే గా వచ్చే జీతం మొత్తాన్ని ప్రజల సంక్షేమమే కోసమే కేటాయిస్తానని స్పష్టం చేశారు. 45 రోజులు కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఆ తర్వాత ఐదేళ్లు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తతస్థాయిలో ప్రచారం చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, చిన్నవంగర ఎంపీటీసీ సభ్యులు మెట్టు సౌజన్య నగేష్, రెడ్డికుంట తండా సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్, జిల్లా జాయింట్ సెక్రెటరీ ముత్యాల పూర్ణ చందర్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీవివాస్, యూత్ అధ్యక్షుడు బీసు హరికష్ణ గౌడ్, పన్నీరు వేణు, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్, ఆవుల మహేష్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పబ్బతి సంతోష్ యాదవ్, రామ్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సీతారాం నాయక్, శ్యామ్, ఉపేందర్ రెడ్డి, రామకష్ణ రెడ్డి, తండ గ్రామానికి చెందిన నిఖిల్, సుమన్, రక్షన్, హరీష్, యసరపు రవి, రమేష్, భూపాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోటలో పోలింగ్ కౌంటింగ్ నిర్వహణకు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కే శశాంక పరిశీలించారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కౌటింగ్ ప్రక్రియకు సంబంధించి డివిజన్ కేంద్రాల నుండి పోలింగ్ మెటీరియల్ స్వీకరణకు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు,పోలింగ్ మెటీరియల్,పోలింగ్ బాక్స్ లు,భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూం కు సి.సి.ఏర్పాట్లు,భద్రత ఏర్పాట్లు,కౌంటింగ్ నిర్వహణ కు విధుల్లో ఉన్న అధికారులు,సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్లు కు ప్రవేశం, బారికేడింగ్, పార్కింగ్, మీడియా రూం ఇతర ఏర్పాట్లు పై చర్చించి అధికారులకు సూచనలు చేశారు. ఈ నెల 20 వ తేదీ లోగా అందజేయాలని ఆర్వో లను ఆదేశించారు. ఈ తనిఖీ లో ఆర్వో ఎల్.అలివేలు, ఎన్నికల ప్రత్యేక అధికారులు, ఎన్నికల సూపరింటెండెంట్ పవన్, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

షోయబుల్లాఖాన్ ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ - కురవి



నిజాం ,నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలంతో పోరాటం చేసిన అక్షర యోధుడు షోయబుల్లా ఖాన్ ఆశయాలను కొనసాగించాలని టియు డబ్ల్యూజే (ఐ జేయు) జర్నలిస్టు సంఘం యూనియన్ మండల అధ్యక్షులు, గుంటి సురేష్, దాడుల నివారణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహదేవ్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద అక్షర యోధుడు షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు మండల కార్యదర్శి ప్రమోద్ నాయక్, నిలుగొండ రాజు, బాలు నాయక్, రోశయ్య, శ్రీనివాస్, సంతోష్, నాగరాజు, వీరన్న, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



గంగారం : మండల కేంద్రంలో షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలను జరుపుకున్న గంగారం ప్రెస్ క్లబ్ ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కునూరి అశోక్ మాట్లాడుతూ జాతీయ సమైక్యతను కాంక్షిస్తూ, అరాచకత్వానికి, అమానుషత్వానికి, మతమౌఢ్యానికి వ్యతిరేకంగా తన కలాన్ని ఖడ్గంగా తలపించే రచనలు 'ఇమ్రోజ్' పత్రికలో చేస్తూ, నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ ఎలుగెత్తి చాటుతూ, తన ప్రాణలనే త్యాగం చేసిన ఏకైక జర్నలిస్టు అమరవీరుడు షోయబుల్లాఖాన్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ అధ్యక్షులు బుర్క యాదగిరి మండల ప్రధానకార్యదర్శి పల్లె సురేష్,సహాయ ఉపాధ్యక్షులు గడ్డం శ్రావణ్ కుమార్ కోశాధికారి జాడి భరత్ సహాయ ప్రధాన కార్యదర్శి గుండ గాని శ్రీధర్ కమిటీ పర్యవేక్షకులు ప్రతాపని సంతోష్ నకిరబోయిన కృష్ణ పాల్గొన్నారు..



గార్ల : జర్నలిస్టు షోయబుల్లాఖాన్ ఆశయసాధనకొరకు ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలని టియూ డబ్లూజె(ఐజెయు) జిల్లా ఉపాధ్యాక్షులు షేక్ బుడాన్ అన్నారు. షోయబుల్లాఖాన్ జయంతి వేడు కలను టీయూ డబ్ల్యూ జె (ఐజెయు) ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా,నాయకులు రావూరి ప్రశాంత్, తోడేటి రాము, పిఎస్ ఎస్ వైస్ చైర్మన్ జి. లక్ష్మణ్ నాయక్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు జి వెంకట్ రెడ్డి,బి.నాగేశ్వరావు,అజ్మీర వెంకన్న,యాకుబ్ పాషా యూనియన్ మండల నాయకులు తాళ్ళూరి కొండల్ రావు, రూపన్ శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మరిపెడ : అక్షర యోధుడు నిజమైన జర్నలిస్టు సోయబుల్లాఖాన్ అని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు టి యు డబ్ల్యూ జే (ఐజేయు) మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శి జిన్నా లచ్చయ్య అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో షోయబుల్లా ఖాన్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గంధసిరి రవి,చంద్రశేఖర్,మచ్చ రాజేష్, పోతుల గోవర్ధన్, పసునూటి వేణు గోపాల్,షానవాజ్ ,శ్రీ కుమార్,సంజీవ,సత్య పాల్గొన్నారు.

రెడ్యానాయక్ విజయం కోసం సైనికుల్లా పనిచేయాలి

- బీఆర్ఎస్ యువనేత డిఎస్ రవిచంద్ర

నవతెలంగాణ- మరిపెడ



ఎమ్మెల్యే రెడ్యానాయక్ విజయం కోసం ప్రతి కార్యకర్త కషి చేయాలని డోర్నకల్ యువనేత డిఎస్ రవిచంద్ర అన్నారు. మంగళవారం మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఆయన క్యాంపు కార్యాలయంలో సోషల్ మీడియా కార్యకర్తలకు ఐడి కార్డులను పంపిణీ చేసి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ నేటి ప్రపంచంలో సోషల్ మీడియా ప్రభావం బాగా ఉందన్నారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ సోషల్మీడియాలో యాక్టివ్గా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టడమే కాకుండా వారు చేసే అసత్య ప్రచారాలను ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలని సూచించారు. ప్రభుత్వం, పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియా ద్వారా విరివిగా ప్రచారం చేయాలని తెలిపారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలన్నారు. గ్రామ స్థాయిలో సోషల్ మీడియా ద్వారా గ్రామంలో జరిగిన, జరుగుతున్న అభివద్ధిపై సోషల్ మీడియా ద్వారా చర్చకు తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతిపక్షాల కుట్రలను అడ్డుకుంటూ వారిని నిలదీయాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలను నిత్యం సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని వారికి వివరించారు.రానున్న ఎన్నికల్లో డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ భారీ విజయం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్ష పార్టీలు సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులతో ప్రచారం చేస్తుందని, వారి కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టేందుకు వారియర్స్ అప్రమత్తంగా ఉండాలన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపే లక్ష్యంగా వారియర్స్ కషి చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసి అక్కడ కెసిఆరే సిఎంగా, ఇక్కడ రెడ్యానాయకే ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా వారియర్స్,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- సీఐ లావుడియా రాజు

నవతెలంగాణ - చిన్నగూడూరు



ఎన్నికల సమయంలో మద్యం, డబ్బుల పంపిణీ చేయరాదని ఎన్నికల నిబంధనవాళిని ఉల్లంఘస్తే కఠిన చర్యలు తప్పవని మరిపెడ సీఐ లావుడియా రాజు అన్నారు. మంగళవారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామం దూప్ల తండాలో పోలీస్, ఎక్సైజ్ సంయుక్త ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 3000 లీటర్ల బెల్లం పానకం, 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. నిషేధిస్తా అక్రమ వ్యాపారాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంతమైన ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. నలుగురిపై కేసు నమోదు, పదిమంది పై బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్ కుమార్, తొర్రూర్ ఎక్సైజ్ సీఐ భాస్కరరావు, పోలీస్, ఎక్సైజ్ సిబ్బందులు పాల్గొన్నారు.

గంగారం : మండల కేంద్రంలోని జంగాలపల్లి మరియు తాల్లగుంపు లో గుడుంబా కుటుంబ స్థావరాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాల పైన ఆకస్మిక తనిఖీలు చేపట్టారు ఈ దాడుల్లో300లీ బెల్లం పానకం ధ్వంసం చేసి 16 లీ. గుడుంబా స్వాధీనం చేసుకొన్నారు. చింతగూడెం గ్రామంలో 7550 రూ. విలువైన లిక్కర్ స్వాదీనం చేసుకోని పలువురు నిందితుల పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గార్ల : నాటు సారా తయారీ కేంద్రాలపై పోలీసులు దాడులు నిర్వహించి నాటు సారా ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన ఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్న కిష్టాపురం పంచాయతీ అంజనా పురం గ్రామంలో ప్రభుత్వ నిషేధిత నాటు సారా ను తయారీ చేస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి 20 లీటర్ల నాటు సారా,250 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో పోలీసు సిబ్బంది శ్రీను,భద్రు, రాము ఉన్నారు.

దంతాలపల్లి : మండలంలోని గున్నపల్లి గ్రామం శివారు పాండ్య తండా లో గుడుంబా స్థావరాలపై మంగళవారం దంతాలపల్లి పోలీసులు దాడులు నిర్వహించి 500 లీటర్ల బెల్లం పానకం,10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో జాదురాపేట గ్రామస్తుల చేరిక



నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం జాదురావు పేట గ్రామంలో 35 వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు గ్రామ సర్పంచ్ ఆత్మకూరీ రాజయ్య యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిల శ్రీధర్ బాబు జాదురాపేట గ్రామానికి చెందిన పార్టీల కార్యకర్తలను పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి పార్టీలో ప్రముఖ స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, జాదురాపేట గ్రామ సర్పంచ్ ఆత్మకూరీ రాజయ్య యాదవ్, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి గెస్ట్ హౌస్‌కు భారీ బందోబస్తు

- బస చేయనున్న రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ



నవతెలంగాణ-గణపురం

నేడు వెంకటాపురం మండలం రామాంజపురం గ్రామంలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ మహిళా డిక్లరేషన్ వారి బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ. ప్రియాంక గాంధీ. రానున్నారు. బహిరంగ సభ అనంతరం రామాంజపురం నుండి వెలుతురులపల్లి క్రాస్. గణపురం. గాంధీనగర్ కరకపల్లి చెల్పూర్. నుండి కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం గోదావరి గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు. అక్కడ రాత్రి రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ బస చేసిన చేస్తారు అనంతరం తెల్లవారి గురువారం కాలేశ్వరం వెళ్లనున్నారు. కాగా రాహుల్ గాంధీ బస చేసే గోదావరి గెస్ట్ హౌస్ ప్రాంతంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలి : ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ ప్రభుత్వం అభివద్ధి, ప్రజా సంక్షేమం కోసం పాటుపడిందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక స్వరాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నేతత్వంలో జరిగిన అభివద్దిని చూసి ఎన్నికల్లో ఆశీర్వదించాలని ప్రజల్ని కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంచరామి, అందుకు తండా, చైన్ పాక, నైన్ పాక, వరి కోల్ పల్లి, జడల్ పేట, బావు సింగ్ పల్లి, కొత్తపేట, గోపాలపురం, ఒదితల, లక్ష్మీపురం తండా, పాసి గడ్డ తండా, దుత్ పల్లి గ్రామాలలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పథకాలను రూపొందించి వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారు . సాగు, తాగునీటికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ రైతుబంధు పథకంతో వ్యవసాయ రంగాన్ని పండగ చేశారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా అదనపు పథకాలను రూపొందించి అమలుపరచినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలను చూసి ప్రతిపక్ష పార్టీల గుండెల్లో గుబులు పడుతుందన్నారు. ప్రజా శ్రేయస్సు, అన్ని వర్గాల ప్రజల అభివద్ధి కోసం సీఎం కేసీఆర్ రూపొందించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుయుక్తులు పన్నిన సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ బద్దలు కొట్టడం ఖాయమని జోష్యం చెప్పారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వెన్నుదన్నుగా నిలిచి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని, నియోజకవర్గాన్ని అన్ని అంగులతో అభివద్ధి చేసిన తనను ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, చిట్యాల, టేకుమట్ల జెడ్పిటిసిలు గొర్రె సాగర్, పులి తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కూర మైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, సర్పంచులు భాస్కర్, సాంబమూర్తి, తొట్ల లక్ష్మి, రత్నాకర్ రెడ్డి, నారాయణరావు, దుప్పటి రజిత శ్రీనివాస్, నెహ్రూ, పులి వెంకట్, మల్లేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గణపతి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగిన ఆత్మీయ కార్యకర్తల సమావేశం లో వివిధ పార్టీల కు చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.



రామాంజపురం మహిళా డిక్లరేషన్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తి

- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ
- ములుగు ఎమ్మెల్యే సీతక్కతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ

నవతెలంగాణ-గణపురం

ములుగు నియోజకవర్గ పరిధిలోని వెంకటాపురం మండలం రామాంజపురం గ్రామ శివారులో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన మహిళా డిక్లేషన్ భారీ బహిరంగ సభ కు కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు ముఖ్య అతిథిగా రానున్నారు. కాగా, సభా ప్రాంగణాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క, భూపాలపల్లి జిల్లా డిసిసి ప్రెసిడెంట్ ప్రకాష్ రెడ్డి భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సత్యనారాయణ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ 18, 19 తేదీలల్లో ములుగు, భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యటించనట్లు తెలిపారు. 18న బుధవారం సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక హెలిక్యాప్టర్ ద్వారా రామప్పకు చేరుకుని, రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడి నుండి ప్రత్యేక బస్సు ద్వారా దేవాలయం నుండి సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామాంజపురం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సభలో ప్రియాంక గాంధీ తో కలిసి రాహుల్ గాంధీ మహిళా డిక్లరేషన్ వెల్లడిస్తారని తెలిపారు. సభ అనంతరం అక్కడి నుండి రోడ్డు మార్గంలో వెల్తుర్లపల్లి క్రాస్ రోడ్, గణపురం, గాంధీనగర్ క్రాస్ రోడ్, చెల్పూరు మీదుగా జెన్ కో గెస్ట్ హౌస్(గోదావరి గెస్ట్ హౌస్)కు చేరుకుని, రాత్రి అక్కడే బస చేయనున్నారు. 19వ తేదీ (గురువారం) రోజున ఉదయం 7:30 గంటలకు 5 ఇంక్లైన్ కమాన్ నుండి బాంబుల గడ్డ వరకు నిరుద్యోగ యువత నిర్వహించే భారీ బైక్ ర్యాలీలో రాహుల్ గాంధీ గారు పాల్గొననున్నానని వారు వెల్లడించారు. ర్యాలీ అనంతరం అక్కడి నుండి తిరిగి రామగుండం పర్యటనకు వెళ్తారని తెలిపారు.

- నేటి సభలను విజయవం చేయాలి : గండ్ర సత్యనారాయణ

నవతెలంగాణ-చిట్యాల

నేటి రాహుల్ ప్రియాంక గాంధీ సభలను విజయవంతం చేయాలని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు మంగళవారం చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ విస్తతస్థాయి కార్యకర్తల సమావేశం అధ్యక్షులు గూట్ల తిరుపతి అధ్యక్షతన జరిగింది సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రియాంక గాంధీ బహిరంగ సభకు మహిళలను అధిక సంఖ్యలో తరలించాలని ప్రతి గ్రామం నుంచి మహిళలను పెద్ద ఎత్తున తీసుకురావాలని కార్యకర్తలకు చెప్పారు. ప్రియాంక గాంధీ మహిళా డిక్లరేషన్ వెల్లడిస్తారని దానికి మీరందరూ కలిసికట్టుగా మహిళల్ని బహిరంగ సభకు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అలాగే 19వ రాహుల్ గాంధీ బైక్ ర్యాలీకి మండలం నుంచి అధిక సంఖ్యలో యువకులు కార్యకర్తలు నాయకులు బైక్ ర్యాలీకి తరలిరావాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి , టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకష్ణ , జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, ఎస్సీ ఎస్టీల డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ దొబ్బెట రమేష్, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్, మండల మహిళా అధ్యక్షురాలు మెరుగు లక్ష్మి, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, ఎంపీటీసీ దెబ్బెట అనిల్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, చిట్యాల మండల టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్ మండల నాయకులు అన్ని గ్రామాల అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ చర్యలు తీసుకోవాలి

- ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం సమీకత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పై మాస్టర్ ట్రెయినర్ల తో ట్రైనింగ్ అంశాల పై రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ , ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు అధికారులు నిర్వహించవలసి ఉంటుందని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల పై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉంటూ పొరపాట్లు జరుగకుండా సిబ్బందికి ట్రైనింగ్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ వారి ఆదేశాలు తూచా తప్పకుండా నియమ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. వీటిపై టిఎస్ఎస్ కళాకారులు లఘు చిత్రాలు చిత్రీకరించి పోలింగ్ సిబ్బందికి ప్రదర్శించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఓటు గోప్యంగా ఉంచే విధంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ఈవిఎం, వివిప్యాట్ యంత్రాల వినియోగం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ శామ్యూల్ , జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, డి.పి.అర్. ఓ. శ్రీధర్ ,సంబంధిత అధికారులు, మాస్టర్ ట్రై, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా మేనిఫెస్టోని ప్రజలు ఆదరించాలి



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రివర్యులు చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను గ్రామంలోని ప్రజలకు వివరించి, రాబోయే ఎలక్షన్లలో బీఆర్ఎస్ పార్టీని ఆదరించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ అన్నారు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలో బహుజన బాంధవుడు అయినటువంటి పుట్ట మధుకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సత్యసాగర్, ఉప సర్పంచ్ బుచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కిష్టయ్య, యూత్ అధ్యక్షులు నాయుడు ,ఎస్సీ సెల్ మండల ప్రచార కార్యదర్శి తుంగ నిరంజన్, గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు జిముడ ఎర్రయ్య, నాయకులు, మల్లయ్య ,ఎల్లయ్య పాపయ్య లక్ష్మయ్య, రామయ్య వేల్పుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు

గాంధీనగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా రమేష్



నవతెలంగాణ-గణపురం

గాంధీనగర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షునిగా మామిడి రమేష్ యాదవ్ ను ఎన్నుకున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి తెలిపారు మంగళవారం గాంధీనగర్ గ్రామంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి ఆదేశాల మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా పబ్బ రాములను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ మారగని సరస్వతి శ్రీనివాస్, సీనియర్ నాయకులు భైరగాని కుమారస్వామి, రత్నం రవి, పొనుగంటి చందర్ రావు,బోట్ల స్వామి,కూతురు రమణ,వార్డు సభ్యులు గుండు లలిత శంకర్, బినవేణి లక్ష్మి రాజయ్య, నాయకులు పెంట సదయ్య, సంకసాని రాజిరెడ్డి,బొల్లా బాలకష్ణ,పబ్బ సంతోష్, పసుల రవి,ల్యాడల్లా శేఖర్, బినబోయిన బిక్షపతి, కడారి కుమారస్వామి, జంగా రవి, రేపాక వెంకన్న, మర్రి బిక్షపతి, బండి వేణు,సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ నుండి మహారాష్ట్ర నడికుడకు సరఫరా చేస్తున్న అక్రమ మద్యం పట్టివేత .విశ్వాసనీయ సమాచార మేరకు మహాదేవపూర్ నుండి మహారాష్ట్రకు మద్యం తరలిస్తున్నారని సమాచారం రాగా మహాదేవపూర్ ఎస్సై రాజ్ కుమార్ కానిస్టేబుల్ సమ్మయ్య మరియు హెూంగార్డు స్వామి లు అంబటిపల్లి గ్రామ శివారులో మహారాష్ట్ర తరలిస్తుండగా 28,800 మద్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండు ఎస్ఐ తెలిపారు. మహాదేవపూర్ మండలంలోని అంబడి పెల్లి గ్రామంలో మంగళవారం ఉదయం వావిలాల లక్ష్మి ఇంట్లో 15 లీటర్ల గుడుంబాను మహాదేవపూర్ ఎస్సై రాజ్ కుమార్, కానిస్టేబుల్ సమ్మయ్య, హెూంగార్డు స్వామిలు స్వాధీనం చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ఎస్ఐ తెలిపారు. కిష్టారావుపేట గ్రామ శివారులోమంగళవారం అటవీ ప్రాంతంలో గుడుంబా స్థావరాలు పైన దాడులు జరపగా కిష్టారావుపేట గ్రామానికి చెందిన అనుప వెంకటేష్ అనే వ్యక్తి తయారు చేసే గుడుంబా కేంద్రంలో మహాదేవపూర్ ఎస్సై రాజకుమార్ హెడ్ కానిస్టేబుల్ మల్లయ్యకానిస్టేబుల్ అరుణ్ హెూంగార్డ్ స్వామి ఆధ్వర్యంలో ఎనిమిది వందల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీన పరచుకొని, అతనిపై కేసు నమోదు వేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఎంతో అద్భుతం

- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

బీఆర్ఎస్ మేనిపెస్టో ఎంతో అద్భుతంగా ఉందని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు.మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానీఫేస్టోతో పాటు,తన సొంత మ్యానీఫేస్టో కరపత్రాలను భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో మోసపూరిత హమీలతో అక్కడి ప్రజలను కాంగ్రెస పార్టీ మోసం చేసిందని ఆయన విమర్శించారు. అంతేకాకుండా దేశంలో రాష్ట్రంలో బీసీలను, మున్నూరు కాపులను కాంగ్రెస్‌పార్టీ అణిచివేస్తుందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో, దేశంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలన్నదే తమ ఆరాటమన్నారు. ఆనాడు అధికారంలో ఉండి ఏం చేయనోళ్లు ఈనాడు ఎన్నికలు వస్తున్నాయని మళ్లీ మాయమాటలు చెప్తున్నారని విమర్శించారు. ప్రజాసంక్షేమం, అభివద్దిని ఆకాంక్షించే బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ పేద ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ఆమోదయోగ్యమైన ఎన్నికల మ్యానీఫేస్టోకు రూపకల్పన చేసి ప్రవేశపెట్టారని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానీఫేస్టో ఎంతో అద్భుతమని, అందులో పొందుపర్చిన ప్రతిపథకం పేద ప్రజలకు అవసరమైనవమేనని ఆయన వివరించారు. రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా పథకం ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తుందని, తెల్లరేషన్‌కార్డు కల్గిన కుటుంబంలో ఎవరైన మరణిస్తే వారం రోజుల్లోగా రూ.5లక్షల బీమా అందించడం జరుగుతుందని అన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, వద్దాప్య వితంతు పింఛన్‌లు రూ.5వేలు, దివ్యాంగుల పింఛన్ రూ.6వేలు పెంచడం హర్షణీయమన్నారు. అంతేకాకుండా సౌభాగ్య లక్ష్మి పేరిట ప్రతి మహిళకు రూ.3వేలు, రూ.15లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు, అగ్రవర్ణాల్లో పేదలకు గురుకులపాఠశాలల ఏర్పాటులాంటి 16పథకాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా దళితులకు అసైన్మెంట్ భూములపై హక్కు పత్రాలు ఇవ్వాలనే ఆలోచన ఎంతో గొప్పదని, తద్వారా దళితులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పార్టీ మ్యానీఫేస్టోతో పాటు తాను సొంతంగా మరిన్న సేవలు అందించేందుకు శ్రీకారం చుట్టానని, ఇప్పటికే ప్రకటించనట్లుగా ఉన్నత చదువులు చదువుకునే పేదింటి బిడ్డలకు హైదరాబాద్‌లో ఉచితంగా హస్టల్ వసతి కల్పించి రూపాయి ఖర్చు లేకుండా చదివిస్తానని, పేదింటి ఆడబిడ్డలకు సామూహిక వివాహాలు, గహలక్ష్మి పథకం ద్వారా ఇళ్లు మంజూరీచేయించి తామే ఇంటినిర్మాణం చేసి గహప్రవేశం చేస్తామని, ఇలాంటి మరిన్ని సేవలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. అనేక ఏండ్లు మంథనిప్రజల ఓట్లతో గెలిచి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల మ్యానీఫేస్టోనే ప్రకటించారే కానీ ఇక్కడి ప్రజల కోసం ఏం చేస్తారనే విషయం చెప్పడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానీఫేస్టోను ప్రకటిస్తే తమ పథకాలను కాపీ కొట్టారని మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.పదేండ్ల పాటు అధికారంలో ఉండి రూ.200ల పింఛన్‌ను రూ.201 పెంచలేని కాంగ్రెస్‌పార్టీ ఈనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న పింఛన్‌కంటే ఎక్కవ ఇస్తామంటేప్రజలు ఎలా నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. ఆచరణలో సాధ్యం కాని పథకాలు చెప్పడం కాంగ్రెస్‌కు అలవాటేనని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ మాత్రం ఆచరణలో సాధ్యమయ్యే పథకాలు మాత్రమే ప్రకటించి అమలు చేస్తారన్నారు. ఏనాడైన 24గంటల కరెంటు, రైతుబంధు, కళ్యాణలక్ష్మి,షాదీముబాకర్, దళితబంధులాంటి పథకాల గురించి కలలోనైనా ఆలోచన చేసిండ్లా అని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వపరంగా తన సొంతంగా ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని, ఈ ప్రాంత అభివద్ధికి కషి చేస్తానని ఆయన హమీ ఇచ్చారు. దేశం గర్వించే రీతిలో అనేక పథకాలు అమలు చేసి ప్రజల హదయాల్లో సీఎం కేసీఆర్ నిలిచిపోయారని, రాబోయే రోజుల్లో కూడా అనేక పథకాలు అమలు చేసి ప్రజలకు మంచి పాలన అందించేలా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వాదం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

రైతులకు డ్రోన్‌లతో పిచికారీ ప్రదర్శన అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-గణపురం

భారతీయ వరి పరిశోధన స్థానం రాజేంద్ర నగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జయశంకర్ జిల్లా ఘనపూర్ మండలం పరుశురాం పల్లి గ్రామంలో సేవా స్పూర్తి ఫౌండేషన్ సమన్వ యం తో డ్రోన్ ద్వారా వరి లో పురుగు మందులు, తెగుళ్ల మందు, ఎరువుల పిచికారీ ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీటక విభాగం శాస్త్రవేత్త డా.శ్రీధర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ రంగం లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో వ్యవసాయం చేయడం ద్వారా సరైన సమయంలో సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం వలన సమయం ఆదా చేయడం తో పాటు ఎక్కువ విస్తీర్ణంలో పంటలను కాపాడి మంచి దిగుబడి పొందే అవకాశం ఉంటుందన్నారు . ఎకరా పొలానికి 5నుంచి 6 నిమిషాల్లో స్ప్రేయింగ్ పూర్తవుతుంది. మామూలు స్ప్రేయర్లతో గంట నుంచి 2 గంటల సమయం పడుతుందన్నారు పంటకు తెగులు వచ్చినప్పుడు ప్రాథమిక దశలోనే పిచికారీ చేయాల్సి ఉంటుందన్నారు. అలాంటి సమయంలో కూలీలు దొరక్క పిచికారీ అలశ్యమైతే పంట పాడైపోయేదని. డ్రోన్లు వచ్చాక ఆ ఇబ్బంది తప్పిందన్నారు. పురుగుమందులూ ఆదా చేయవచ్చని. పురుగు మందులు పిచికారీతో రైతులకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు కూడా తప్పయన్నారు ఈ సాంకేతిక పరిజ్ఞానంతో, పురుగుమందుల వ్యయం ,శ్రమ ఖర్చు ,నీటి అవసరాన్ని తగ్గించవచ్చు.న్నారు న డ్రోన్ల ద్వారా చాలా ప్రభావవంతంగా మరియు ఏకరీతిలో పురుగుమందులను పిచికారీ చేయవచ్చని సమతుల్యంగా లేని నేల మీద లేదా కొండ ప్రాంతాల్లో పండించిన పంటలపై మందులను పిచికారీ చేయడం సులభం. అన్నారు న పురుగులు మరియు తెగుళ్ల వ్యాప్తి చెందుతున్న సమయంలో ఎక్కువ ప్రాంతంలో పురుగులు విస్తరించి ఉండే సమయంలో, పురుగుమందులను పెద్ద ప్రదేశంలో తక్కువ సమయంలో పిచికారీ . చేయవచ్చన్నారు ముఖ్యంగా వరి లాంటి పంటల్లో డ్రోన్ ద్వారా పిచికారీ చేయడం చాలా సులభం మనీ తక్కువ నీటిని వినియోగించి తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేసే అవకాశం వుందని తెలిపారు జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం లో వస్తున్న మార్పులకు అనుగణంగా రైతులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించన్నారు వ్యవసాయం చేయడం వల్ల పెట్టే పెట్టుబడులు తగ్గించుకొని మంచి దిగుబడి పొందవచ్చు అని తెలిపారు శాస్త్రవేత్త డా.శ్రీధర్ , ప్రాజెక్ట్ మేనేజర్ . రత్నాకర్ సేవా స్పూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ గొల్లపెళ్ళి రత్నాకర్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణయ్, గ్రామ రైతులు తిరుపతి రెడ్డి, సాగర్, మోహన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మల్లయ్య డ్రోన్ ప్రతినిధులు సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లాభాల వాటాఆపి భయభ్రాంతులకు గురి చేయవద్దు

- ఐఎన్‌టియుసి నాయకుడు బుచ్చయ్య



నవతెలంగాణ-కోల్ బెల్ట్

సింగరేణి కార్మికులు కష్టించి సంపాదించిన లాభాల వాటాను ఎన్నికల కోడ్ పేరుతో ఆపి రాష్ట్ర ప్రభుత్వం, టీబిజికేఎస్ నాయకులు ఆశగా ఎదురు చూస్తున్న కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య ఆరోపించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటికె-5 గని మేనేజర్ జాకీర్ హుస్సేన్ కు కార్మికులకు లాభాల వాటా వెంటనే చెల్లించాలని ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతరం బుచ్చయ్య మాట్లాడుతూ కార్మికులు అహర్నిశలు శ్రమించి 2022 -23 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.22 కోట్ల 22 లక్షల లాభాలు సాధించగా అందులో నుండి 32% కార్మికులకు లాభాల వాట ప్రకటించినటువంటి సంగతి, ఆ డబ్బును సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వము రెండూ కలిసి కార్మికులకు అక్టోబరు 16వ తారీకు నాడు చెల్లించుటకు ప్రకటన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఈ ప్రకటన అక్టోబర్ 4న జరగగా, ఎలక్షన్ కోడ్ ప్రకటించింది అక్టోబర్ 9న కాబట్టి లాభాల వాటా చెల్లింపులకు, ఎలక్షన్ కోడ్ కు సంబంధం లేదని , ఇదంతా యాజమాన్యం, టిబిజి కేఎస్, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ఆడుతున్న డ్రామాగా అభివర్ణించారు. కార్మికుల ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న లాభాల వాటా డబ్బులు రూ.700 కోట్లని ఎలక్షన్ అవసరాలకు కెసిఆర్ వాడుకోవాలని చూస్తున్నాడని, గట్టిగా కార్మికులు ఎదురు తిరిగితే చూద్దాంలే అనే కోణంలో ఎలక్షన్ కోడ్ పేరుతో డబ్బులు పంపిణీ నిలిపివేశారని ఆరోపించారు. తెలంగాణలో దసరా పండుగ చాలా పెద్ద పండుగ ఎక్కడెక్కడ నుండో కుటుంబ సభ్యులందరూ ఒక్క చోటికి చేరి ఖర్చుకు వెనుకాడకుండా చేసుకునే తరుణంలో వారి ఆశలపై నీళ్లు చల్లుతూ లాభాల వాటాకు బ్రేక్ వేయడం దారుణమని బుచ్చయ్య అసహనం వ్యక్తం చేశారు. కెసిఆర్ అసెంబ్లీ ఎన్నికలు, సింగరేణి ఎన్నికలకు ముందు తెలివి తక్కువ నిర్ణయాలు తీసుకుంటే కార్మికులతో ఆటలాడుతూ, తన గొయ్యి తానే తీసుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నేను యాజమాన్యం , రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని దసరా పండుగ కు కార్మికులను నిరాశ, నిస్పహకు గురి చేయకుండా మంచి వాతావరణంలో పండుగ జరుపుకునేలా ఈనెల 20 వరకు అయినా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి కెసిఆర్ ,యాజమాన్యం మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు.

పదేళ్లపాలనలో బీఆర్ఎస్ చేసింది శూన్యం

- భూపాలపల్లి కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శున్యమని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడారు సిఎం కేసీఆర్ అధికారంలో ఉండి గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలంటే కేంద్రం చేతిలో ఉందని చెప్పిన రూ.400 కె గ్యాస్ సిలిండర్ అంటే ఎలా నమ్మేదన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉండి ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేనిడి, సన్న బియ్యం ఇస్తా అంటే ఎలా నమ్మేదన్నారు.పదేళ్లుగా అధికారంలో ఉండి కొత్త పెన్షన్లు ఇవ్వలేనిది, రూ.5000 ఆసరా ఇస్తామంటే ఎలా నమ్మేదన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉండి గ్రామాల్లో ఒక్క ఇల్లు కట్టించలేనిది, అందరికీ ఇండ్లు ఇస్తామంటే ఎలా నమ్మేదన్నారు. నాలుగున్నర సంవత్సరాల క్రితం ఎన్నికల్లో రైతులకు ఋణ మాఫీ చేస్తామని పూర్తిగా చేయలేదన్నారు. రైతులకు ఎరువుల ధరలు పెంచి, ఉచితంగా ఎరువులు ఇస్తామని ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ భతి ఇస్తమని మోసం చేసి, నిరుద్యోగుల జీవితాలతో అందుకున్నట్లుగా తెలిపారు.

ముక్తీశ్వరాలయంలో హోమం

నవతెలంగాణ-మహాదేవపూర్

శ్రీ కాలేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం కాలేశ్వరంలో కార్యనిర్వహణాధికారి చైర్మన్, ధర్మకర్తల మండలి నిర్ణయించిన ప్రకారం .మంగళవారం దేవస్థాన ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు వైకుంఠ పాండా, సుబ్రహ్మణ్య శర్మ, ఉప ప్రధానార్చకులు ఎస్.ప్రశాంత్ శర్మ ,ముఖ్య అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ గార్లచే 80 మంది దంపతులతో సామూహిక నవగ్రహ నక్షత్ర శాంతి, దుర్గా హెూమం నిర్వహించడం జరిగినది. హోమంలో పాల్గొన్న భక్తులకు హోమమునకు సంబంధించిన అన్నిరకాల పూజ సామాగ్రి దేవస్థానము నుండి ఇవ్వడం జరిగినది. అనంతరం హెూమంలో పాల్గొన్న దంపతులకు, భక్తులకు త్రిపురారి అనిల్ కుమార్, ఇరిగేషన్ డిఈ భరత్ సహకారంతో విశేష అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్,ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడీ రామ్ రెడ్డి, కలికోట దేవేందర్, ఆరెల్లి సత్యనారాయణ గౌడ్, శ్యాంసుందర్ దేవుడా, కుంభం పద్మ, అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



రూ.1లక్షపైగా బ్యాంక్ లావాదేవీల వివరాలు సమర్పించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రూ లక్షకు పైగా బ్యాంక్ లావాదేవీల వివరాలు సమ ర్పించాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య బ్యాంక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీసీపీ రవీందర్‌తో కలిసి కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలోని బ్యాంకర్లతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావ ళి అమల్లో ఉన్నందున బ్యాంకర్లు నియమావళిని ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఎవరైనా బ్యాంక్ ఖాతాలో ప్రతి రోజు లక్ష రూపాయల నగ దు డిపాజిట్ చేసిన, విత్ డ్రా చేసినా,అదే విధంగా నెలలో 10 లక్షలు పైబడి నగదు డ్రా చేసిన గానీ లేదా ట్రాన్స్ఫర్ చేసిన అనుమానాస్పద బ్యాంకు లావాదేవీల వివరాలను ప్రతి రోజు ఆయా బ్యాంక్ అధికారులు ఎన్నికల అధికారులకు అందించాలని కోరారు. ఆన్ లైన్‌లో జరిగే లావా దేవీలపై గట్టి నిఘా పెట్టాలని అన్నారు.అలాగే ఓటర్లను ప్రలోబాలకు గురిచేయుటకు గాను ఒకే అక్కౌంట్ తో వివిధ అక్కౌంట్లకు యూ పీఐ ద్వారా గూగుల్ పే, ఫోన్ పే ఇతర యాప్‌ల ద్వారా డబ్బు లు జమ చేసినచో వాటి వివరాలను కూడా పంపిం చాలని బ్యాంకర్లను ఆదేశించారు .ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థి కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసిన ట్లయితే, జాప్యం చేయకుండా వెంటనే చెక్ బుక్ జారీ చేయాలని సూచించారు. అనుమానాస్పద లావా దేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిం చారు. అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేర కు వ్యవహరించాలని , ఎలాంటి పొరపాట్లకు తావి వ్వరాదని జిల్లా కలెక్టర్ బ్యాంక ర్లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ అధి కారి పుష్ప లత, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సంజీవ్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతి



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

గ్రామాల్లో కొనసాగుతున్న పల్లెదవాఖానా సేవలను మహిళలు సద్విని యోగం చేసుకోవాలని వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతి తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని రామాల యం వీధి సబ్ సెంటర్‌ను డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ పరిశీలించారు. సబ్ సెంటర్‌లో ఆరోగ్య మహిళా క్లినిక్‌లో భాగంగా ప్రత్యేకించి మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఉచితంగా ఎనిమిది రకాల పరీక్షలు చేసి చికిత్సలు, మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలు వారి అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యంచేస్తే ప్రాణాలకే ప్రమాదమన్నారు. ఎలాంటి మోహ మాటం పడకుండా వారిలోఉన్న అనారోగ్య సమస్యలను బయటకు తెలిపి పరీక్ష లు చేయించుకోవాలన్నారు.కార్యక్రమంలో వైద్యాధికారిణి సుమలత పాల్గొన్నారు.

దసరా క్రీడోత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ దసర పండగ సందర్భంగా ఈనెల 20,21,22 తేదీల్లో కబడ్డీ వాలీబాల్ క్రీడలను నిర్వహిం చడం జరుగుతుందని ఆయా సంఘాల జిల్లా కార్యదర్శులు రత్నం ప్రవీణ్, టిఎల్ రవిలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా మండలాల యువతను ప్రోత్సహించడం కోసం ఈ క్రీడలు కబడ్డీ వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని సోదరభావంతో క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రథమ బహుమతి రూ.5016లు, ద్వితీయ రూ.4016లు ప్రోత్సాహక బహుమతులుగా గెలుచుకోవడానికి ఉన్నాయని దీనికి ఎంట్రీ ఫీజు ఒకజట్టుకి రూ.300లు చెల్లించి టీంలు నమోదు చేసుకోగలరని కోరారు. నమోదు కోసం ఫోన్‌నెంబర్లు 9848328635, 9704029 723, 9347658979 9493152870లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంటి, బాలు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

- వ్యక్తికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-ఆత్మకూర్

వరంగల్ మార్కెట్ నుండి ఇంటికి వెళ్తుండగా నీరుకుళ్ల క్రాస్ రోడ్డు వద్ద ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన సంఘటనలో వ్యక్తికి కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే నల్లబెల్లి మండలం రంగాపురంకు చెందిన మార్త రమేష్ అనే అతను వరంగల్ కు వెళ్లి కిరాణం సామాను తీసుకొని వస్తుండగా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల క్రాస్ రోడ్డు వద్ద చీకట్లో ఆగిఉన్న లారీ కనిపించకపోవడంతో వేగంగా ఢీ కొట్టారు. అతనికికాళ్లు విరిగి తీవ్రగాయాలు కావడంతో 108లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్రాభివృద్ధే నా కర్తవ్యం

- రెండు పర్యాయాలు నన్ను గుండెల్లో పెట్టుకుని గెలిపించారు
- సీఎం కేసీఆర్ మరోసారి మీకు సేవచేసే అదృష్టాన్ని కల్పించారు
- మీ ఇంటి బిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదించాలి
- వారంటీ లేని నాయకుల గ్యారంటీ పథకాలను ప్రజలు నమ్మవద్దు
- బీఆర్ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-దెస్క్

గత రెండు పర్యాయాలు వర్ధన్నపేట ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకొని గెలిపించారు. సీఎం కేసీఆర్ మరోసారి మీకు సేవచేసే అదృష్టాన్ని కల్పించారని మీ ఇంటి బిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదించాలనీ వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మంగళవారం వర్ధన్నపేట విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యమనాయకులు, బిఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా నిన్న బీ ఫామ్ అందుకోవడం జరిగిందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలతో మమేకమై, వారికష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నానన్నారు. నియోజకవర్గ అభివృద్ధితోపాటు పేదప్రజల అభ్యున్నతికి నిరంతరం పాటు పడుతున్న విషయం మీ అందరికి తెలుసున్నారు. సీఎంకేసీఆర్ మూడోసారి మీకు సేవ చేసే అదృష్టాన్ని కల్పించారు. మరోసారి మీ ఇంటి బిడ్డను నిండుమనసు ఆశీర్వదిస్తారనే నమ్మకం నాకుఉందన్నారు. 2014, 2018కి మించిన మెజారిటీ అందిస్తారనిఆశిస్తున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందుకు ముందు, ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో, వర్ధన్నపేట నియోజకవర్గంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో మీ అందరికి తెలుసున్నారు. ఉద్యమ నేత, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే మార్గదర్శిగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి దేశంలోని అనేక రాష్ట్రాలు ఆశ్చర్యపోతున్నాయి. అనుసరిస్తున్నాయి. చరిత్రలో చూడని అభివృద్ధిని ఏ నాయకుడు ఇవ్వలేని సంక్షేమ పథకాలను అందిస్తున్న గొప్ప నాయకుడు మన సీఎం కేసీఆర్ అన్నారు. అలాంటి నాయకున్ని మనం గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవాలి అన్నారు. గత 9న్నర ఏళ్లలో నియోజకవర్గ అభివృద్ధి కోసం పగలు రాత్రి తేడా లేకుండా పని చేస్తున్నాను తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో గతంలో ఏ నాయకుడు చేయనటువంటి అభివృద్ధి పనులను 2వేల 63కోట్ల 10లక్షల రూపాయలతో చేపట్టామన్నారు.

నియోజకవర్గ వ్యాప్తంగా 2వేల 2వందల 79కోట్ల 77లక్షల రూపాయలతో ప్రతీ ఇంటికి, ప్రతీ గడపకు సంక్షేమ పథకాలను అందజేశాం పేర్కొన్నారు. మొత్తం వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు అభివృద్ధి, సంక్షేమానికి కలిపి 4వేల 3వందల 53కోట్ల 95లక్షల రుపాయలను ఖర్చు చేసాం అని అన్నారు. ఎన్నికలు రాగానే కొందరు నాయకులు ఓట్ల కోసం గారడీలు చేస్తుంటారు మాయ మాటలు చెప్పి మభ్యపెట్టాలని చూస్తారు. అధికారంలోకి వస్తే అది ఇస్తాం... ఇది ఇస్తాం అంటూ వాగ్దానాలు చేస్తారు వారంటీ కూడా లేని నాయకులు గ్యారంటీ పథకాలు అం టూ ప్రమాణాలు చేస్తారు అని ఎద్దేవా చేశారు.

అలాంటి పార్టీలలోని నాయకుల మాటలు నమ్మవద్దు అని అన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రాన్ని ఆగం చేయాలనే కుట్ర చేస్తున్నారు. మాటలు చెప్పే వారు ఎవరో.... పనులు చేసే వారు ఎవరో ప్రజలు గమనించాలి...ఓట్ల కోసం రాజకీయాలు చేసే నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు... గోస పడవద్దు.... నియోజకవర్గ అభివృద్ధి కోసం, మీ కోసం పని చేసే నన్ను ఆశీర్వదించండి.. ఈ కార్యక్రమంలో డీసీసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రైతు బంధు సమితి జిల్లా చైర్మన్ లలితా యాదవ్, ఎంపిపిలు, జడ్పిటిసిలు, కార్పొరేటర్లు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్‌లో బీటలు

- బాలసానితో కలిసి వెళ్లాలా ? బీఆర్ఎస్‌లో కొనసాగాలా ?
- అంతర్మథనంలో బీఆర్ఎస్ ప్రతినిధులు, శ్రేణులు

నవతెలంగాణ-వెంకటాపురం

వెంకటాపురం మండల వాసి ఖమ్మం మాజీ ఎమ్మెల్సీ, 30 సంవత్సరాలకు పైగా టీడీపీ, బీఆర్ఎస్ పార్టీల్లో వివిధ పదవుల్లో కొనసాగారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో బలమైన బీసీ నాయకుడు బాలసాని లక్ష్మీనారాయణ. ప్రస్తుతం భద్రాచలం బీఆర్ఎస్‌లో తనకు సముచితస్థానం లభించడం లేదని జరుగుతున్న అవమానాన్ని కేసీఆర్, కేటీఆర్ దృష్టికి తీసుకు వెళ్లిన తనకు న్యాయంజరగడం లేదని అసహనంతో రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఎన్నికలకు ముందు బాలసాని లక్ష్మీనారాయణ బీఆర్ఎస్‌కి దూరం కావడంతో భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ కి బీటలు వారింది. అదే క్రమంలో బీఆర్ఎస్‌కి రాజీనామా చేసిన వెంటనే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావులు ఖమ్మంలో బాలసాని నివాసంలో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానం తెలిపారు. దాంతో వెంకటాపురం, వాజేడు మండలాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు బాలసానితో కలిసి వెళ్లాలా, బీఆర్ఎస్‌లోనే కొనసాగేలా అనే అంతర్మథనంలో పడ్డారు.



కాంగ్రెస్‌లో సముచిత స్థానం లభిస్తుందా ?

మాజీమంత్రి తుమ్మల, మాజీ ఎంపీ పొంగులేటి లు బాలసానిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానం పలికారు.దాంతో బాలసాని దాదాపు కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లడం కాయం అనే సంకేతాలు వినిపుస్తున్నాయి.ఈ సందర్భంలో గత కొన్ని సంవత్సరాలుగా వెంకటాపురం మండల కాంగ్రెస్ ,బీఆర్ ఎస్ పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గుమనే పరిస్థితి ఉంది.ఒకానొక పరిస్థితి లో కాంగ్రెస్ నాయకులు బాలసాని కుటుంబం పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.దానికి బదులుగా బీఆర్ఎస్ నాయకులు సైతం కాంగ్రెస్ పార్టీ పై ప్రతి విమర్శలు చేసారు.ఇపుడు బాలసాని కాంగ్రెస్ లో చేరితే..! స్థానిక కాంగ్రెస్ నాయకులు సమర్థిస్తారా?ఆయన చేరికతో ఆయనతో కలిసి నడుస్తారా? కాస్త బలంగానే ఉన్న కాంగ్రెస్ పార్టీలో బాలసాని చేరితే.. ఆయనతో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఆయన వెంట నడిస్తే వారికి సముచితమైన స్థానం లభిస్తుందా? స్థానిక బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతి నిధుల ప్రయాణం ఎటువైపు? బాలసాని చేరికతో వెంకటాపురం, వాజేడు మండలాల్లో కాంగ్రెస్ఇప్పటికే కొంత బలంగా ఉన్న కాంగ్రెస్ మరికొంత బల పడవచ్చు కానీ వెంకటాపురం, వాజేడు వాజేడు మండలంలో ఈ నాయకులు కలిసి పనిచేయకుండా..ఇప్పటికే బలంగా ఉన్న కాంగ్రెస్ వీరి చేరికతో రెండు గ్రూపులుగా విడిపోయే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

బాలసాని హ్యాండిచ్చారా....?

భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు మండలంలో మంగళవారం పర్యటించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి తన గెలుపుపై సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ కార్యదర్శి గంపా రాంబాబు, వేల్పూరి లక్ష్మీ నారాయణ,బాలసాని అన్న కుమారుడు బాలసాని వేణు, కొందరు ప్రజా ప్రతినిధులు తెల్లం వెంట ఉన్నారు. ప్రథమ ప్రజా ప్రతినిధులు మాత్రం ఈ పర్యటనకు దూరంగా ఉన్నారు.